మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com
ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 107 | 13 శుక్రవారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



## మన విదేశాంగ విధానం
# అమెరికాకు తకాట్టు

- ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా పెత్తనం ఏంటి
- ఎన్‌స్టీన్ ఫైల్స్‌లో దొరికి పోవడంతోనే అమెరికాకు దాసోహం
- లోక్‌సభలో రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు

**న్యూఢిల్లీ,మార్చి12 నేషనలిస్ట్ వాయిస్**

భారత విదేశాంగ విధానన్ని మోడీ అమెరికాకు తకట్టు పెట్టారని విపక్షనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. రష్యా నుంచి చమురు దిగుమతులకు అమెరికా అడ్డంకులేంటని ప్రశ్నించారు. మనం చమురు ఎక్కడ కొనాలో అమెరికా నిర్ణయిస్తుందంటే మన విదేశాంగ విధానం తాకట్టు పెట్టినట్లేనని అన్నారు. హర్మూజ్ జలసంధి నుంచి పెద్ద ఎత్తున దిగుమతులు జరగాల్సి ఉంది. యుద్ధం కారణంగా దిగుమతులు ఆగిపో యాయి. ఇది ఆరంభం మాత్రమే. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది. మనం ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తోంది. రష్యా నుంచి చమురు కొనాలో..?వద్దో..? మనకు మనం నిర్ణయించుకోవాలి. రష్యా నుంచి చమురు కొనుగోలుపై అమెరికా జోక్యం ఎందుకు..? భారత్ వంటి పెద్ద దేశానికి మరోదేశం అనుమతి ఎందుకు..? ఇలా ఎందుకు జరుగుతోందా అని ఆలోచించాను. నా ప్రశ్నకు సమాధానం ఎప్‌స్టీన్ ఫైల్స్ రూపంలో దొరికింది. ఎప్‌స్టీన్ ఫైళ్ల ప్రభావం ఎల్‌పీజీ దిగుమతులపై పడినట్లు ఉంది. ఎప్‌స్టీన్‌తో సంబంధాలను పెట్రోలియం మంత్రే అంగీకరించారని రాహుల్ వ్యాఖ్యలు చేశారు. ఇవి దుమారం రేపాయి. దీంతో స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. నోటీసు ఇచ్చిన అంశంపైనే మాట్లాడాలని సూచించారు. సభ్యుల ఇష్టాఇష్టాల మేరకు సభ నడవదని స్పష్టం చేశారు. ఇదే అంశంపై పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. ఎప్‌స్టీన్ అంటూ లోక్‌సభలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఆ గందరగోళం మధ్యే మంత్రి మాట్లాడారు.

# యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం


హర్మూజ్ జలసంధి నుంచి భారత్‌కు చమురు నౌక
క్షేమంగా ముంబై తీరం చేరుకున్నషెన్‌లాంగ్
ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక

02

# కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

### తృటిలో తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి

### తనది 20 ఏళ్ల పగ అన్న దుండగుడు



**జమ్ము,మార్చి12**

**నేషనలిస్ట్ వాయిస్**

జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం జరిగింది. ఓ వివాహ వేడుకలో నిందితుడు ఆయనపై కాల్పులకు పాల్పడేందుకు ప్రయత్నించాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమవడంతో.. ఫరూక్ సురక్షితంగా బయటపడ్డారు. 20 ఏళ్లుగా తాను ఫరూక్‌ను చంపాలనుకుంటున్నానని నిందితుడు పోలీసులతో పేర్కొన్నాడు. బుధవారం జమ్మూ శివార్లలోని హోటల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు.

వివరాలు 2లో

కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ

పరిస్థితులపై అధికారుల సమీక్ష



# దేశంలో గ్యాస్ సంక్షోభం


02

## యుద్ధ డిమాండ్లను
# అంగీకరించాల్సిందే

- అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం
- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో కొననసాగుతున్న ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు



02



## సంపద సృష్టిస్తేనే మెరుగైన
# సమాజం సాధ్యం

- నీటి వినియోగంలో జాగ్రత ముఖ్యం
- భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి
- రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చే యత్నం
- జగన్ హయాంలో పెట్టుబడిదారుల పరార్
- జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు

**అమరావతి,మార్చి12 నేషనలిస్ట్ వాయిస్**

నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది.

వివరాలు 2లో



02

## గవర్నర్ శుక్లా దంపతులకు
# ఘన స్వాగతం

- యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్
- దర్శనం చేయించి, వేదాశీర్వచనం ఇచ్చిన పండితులు

## తెలుగు రాష్ట్రాలకు ఎండల నుంచి
# రిలీఫ్...
### తెలంగాణ, ఏపీకి వర్ష సూచన

పెరుగుతున్న ఎండలతో అల్లాడుతున్న తెలంగాణకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గుడ్‌న్యూస్ చెప్పింది. ఎండల నుంచి రాబోయే రోజుల్లో స్వల్ప ఉపశమనం కలగనుందని తెలిపింది. ఈ నెల 15, 16 తేదీల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ నెల 23 వరకు అనేక జిల్లాల్లో ఇలాంటి పరిస్థితే ఉండొచ్చని ఐఎండీ వివరించింది.

వివరాలు 2లో



మొదటిపేజీ తరువాయి

## గవర్నర్ శుక్లా దంపతులకు

# ఘన స్వాగతం

**యాదాద్రి,మార్చి12 నేషనలిస్ట్ వాయిస్**

యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆ తర్వాత వారికి ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతోపాటు ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌గా ప్రతాప్ శుక్లా చేత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గంజాయి పై ఉక్కు పాదం

## - ఇద్దరిపై కేసు నమోదు - ఎస్సై సతీష్

**చిట్యాల మార్చి 12 నేషనలిస్ట్ వాయిస్**

భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపిఎస్ ఆదేశాల మేరకు సీసీఎస్ టీం మరియు చిట్యాల పోలీసులు సంయుక్తంగా చిట్యాల మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద బుధవారం సాయంత్రం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్న పోతుల నర్సింగరావు మరియు పల్లెర్ల మధుకర్ చల్లగారిగ వాస్తవ్యులు ఇద్దరిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నుంచి 1 కిలో 300 గ్రాముల నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.65,000. అలాగే ఒక బైక్ మరియు సెల్ ఫోన్ ను కూడా పోలీసులు సీజ్ చేశరు నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపిఎస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. నిషేధిత మాదకద్రవ్యాల విక్రయాలు లేదా రవాణా గురించి ఎవరైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 8712658111 కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై ప్రజలు నిర్భయంగా సమాచారం అందించాలని కోరారు ఎస్ఐ పోచంపల్లి సతీష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల పాలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 100 డయల్ చేయాలని కోరారు.




# ఆఫర్ల ముసుగులో

# వినియోగదారుల దోపిడి...

-- వన్ ప్లస్ వన్ పేరుతో మోసం...

--- మెరుపు ఆఫర్లు... వినియోగదారుల జేబులకు చిల్లు...

-- మణుగూరులో ఆఫర్ పేరుతో దందా..!

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 12, పినపాక ప్రతినిధి**

మణుగూరు వస్త్ర ప్రపంచంలో "రారాజు" అని చెప్పుకుంటూ భారీ ప్రకటనలు చేస్తున్న ఒక ప్రముఖ వస్త్ర దుకాణంలో వినియోగదారులను మోసం చేస్తున్న ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో వెలుగులోకి వచ్చింది. మెరిసే లైట్లు, ఆకర్షణీయమైన ఆఫర్లతో వినియోగదారులను ఆకట్టుకుంటూ, అసలు ధర కంటే ఎక్కువ ధరలను స్టిక్కర్లతో అతికించి "వన్ ప్లస్ వన్" ఆఫర్ పేరుతో కస్టమర్ల జేబులకు చిల్లు పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఒక కస్టమర్ మణుగూరులోని జీవి మాల్‌లో ఉన్న వస్త్ర దుకాణానికి వెళ్లి బెడ్‌షీట్లు కొనుగోలు చేయడానికి ప్రయత్నించారు. అక్కడ "?2499 -- వన్ ప్లస్ వన్ ఆఫర్" అని చెప్పగా, ఆ వస్తువుపై కంపెనీ ముద్రించిన అసలు ధర మాత్రం ?1999గా ఉన్నట్లు గుర్తించారు. దీనిపై కస్టమర్ ప్రశ్నించగా, "ఈ రేటుకే ఆఫర్ వర్తిస్తుంది" అంటూ నిర్వాహకులు సమాధానం ఇచ్చి విషయం కప్పిపుచ్చే ప్రయత్నం చేసినట్లు తెలిపారు.అంతేకాకుండా ఎంఆర్పీ (వీ్రా) అంటే గరిష్ట చిల్లర ధర (మ్యిఇఅఎబఎ =మ్యిఅశ్రీ్రాతీఅఎవ) అయినప్పటికీ, దానికంటే ఎక్కువ ధర నిర్ణయించి అదే రేటుకు కొనాలని వినియోగదారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇలా మెరుపు ఆఫర్ల పేరుతో అమాయక వినియోగదారులను, ముఖ్యంగా ఆదివాసీ, బడుగు బలహీన వర్గాల ప్రజలను దోచుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వినియోగదారులు ప్రశ్నిస్తే "ఎవరికి చెప్పుకుంటే చెప్పుకోండి" అంటూ బెదిరింపులకు కూడా దిగుతున్నారని బాధితులు అంటున్నారు.ఇలాంటి బడా కంపెనీలపై వినియోగదారుల హక్కులను కాపాడేందుకు సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు




# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

మొదటిపేజీ తరువాయి

**టెహ్రాన్,మార్చి12 నేషనలిస్ట్ వాయిస్**

ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హార్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవాలని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

**హైదరాబాద్,మార్చి12 నేషనలిస్ట్ వాయిస్**

నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్‌ఆర్‌ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని.. తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

ఆయనతో పాటు జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ ఛౌదరీ కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్‌పై పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అక్కడ ఉన్నవారు వెంటనే అతడిని పట్టుకొని చితకబాదారు. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిందితుడు జమ్మూకి చెందిన 63 ఏళ్ల కమల్‌సింగ్ జమ్వాల్‌గా పోలీసులు గుర్తించారు. జమ్మూలో దుకాణాలు నడుపుతోన్న కమల్ విచారణ సమయంలో కీలక విషయాలు వెల్లడించాడు. గత 20 ఏళ్లుగా తాను ఫరూక్ అబ్దుల్లాను చంపాలనుకుంటున్నానని పేర్కొన్నాడు. ఇది తన వ్యక్తిగత అజెండాగా వెల్లడించాడు. కాల్పులకు ఉపయోగించిన తుపాకీకి లైసెన్స్ ఉన్నట్లు తెలిపాడు. ఘటన సమయంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు. తుపాకీని స్వాధీనం చేసుకున్నామని, ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తన తండ్రిపై జరిగిన హత్యాయత్నంపై జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు. లోడ్ చేసిన తుపాకీతో తన తండ్రిని ఓ వ్యక్తి కాల్చేందుకు ప్రయత్నించాడని పేర్కొన్నారు. అయితే, భద్రతా సిబ్బంది అప్రమత్తతతో అది విఫలమైందన్నారు. ఫరూక్‌కు జెడ్ ప్లస్ భద్రత ఉన్న విషయాన్ని ఒమర్ ప్రస్తావించారు.

మొదటిపేజీ తరువాయి

# దేశంలో గ్యాస్ సంక్షోభం

**న్యూఢిల్లీ,మార్చి12 నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో దేశంలో వంటగ్యాసు (ఎల్‌పీజీ) ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లను నల్లబజారులో కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. నల్లబజారులో గ్యాస్ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం ప్రకటించింది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వశాఖ ఓ కమిటీని ఏర్పాటుచేసింది. బుక్ చేసిన రెండున్నర రోజుల వ్యవధిలో గృహ వినియోగదారులకు సిలిండర్ అందజేసే విధానాన్ని కొనసాగిస్తున్నా మని తెలిపింది. వంటగ్యాసు సమస్యపై కేంద్ర ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించింది. గృహ వినియోగదారులకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలంది. ముంబయి, దిల్లీ, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హోటళు ,, రెస్టారెంట్లు 'తాత్కాలికంగా' మూతబడటం ప్రారంభమైంది. దేశంలో చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్రం చెబుతున్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో కొరత ఆందోళన కలిగిస్తోంది. హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధనంపై దృష్టి సారిస్తున్నాయి. ఆలయాలు, మఠాలపై సైతం వంటగ్యాసు కొరత ప్రభావం కనిపిస్తోంది. అయోధ్యలోని ప్రసిద్ధ అమావా ఆలయంలో 'రామ్ రసోయీ' అన్నదాన కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మైక్రోవేవ్ అవెన్‌లు, ఇండక్షన్ ప్లేట్ల వాడకం ప్రారంభించాలని ఐఆర్‌సీటీసీ పశ్చిమ జోన్‌లోని కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది.

మొదటిపేజీ తరువాయి

# ఆనాడు ఒక్కడినే..

# ఈనాడు కోట్లాదమందికి అండ

ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి మరణం తర్వాత ఆయన ఆశయాలను కొనసాగిస్తానని, ఆయన మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తానని జగన్ నల్లకాల్వలో ఇచ్చిన మాట ఆ పార్టీ స్థాపనకు పునాది వేసింది. ఓదార్పు యాత్రకు కాంగ్రెస్ పార్టీ అడ్డు చెప్పడంతో.. ఇచ్చిన మాట కోసం ఆ పార్టీని వదిలి, వైయస్సార్సీపీని జగన్ స్థాపించారు. 'అప్పట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, కేంద్రంలో నూ అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి భయం లేకుండా ప్రజల కోసం పోరాటం చేశా. మొదటి నుంచీ ప్రజలు, దేవుడ్నే నమ్ముకుని ముందుకు సాగా. వైసీపీ ఆవిర్భావం తర్వాత దేశ రాజకీయాల్లో కూడా మార్పులు కనిపించాయి. వైసీపీ కార్యకర్తలు ఎప్పుడూ గర్వంగా కాలర్ ఎగరేసేలా పార్టీ నిలుస్తుంది. ఈ పార్టీ కొన్ని కోట్ల మంది ప్రజలదని అన్నారు. అందరి ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా పార్టీ నిలిచింది. పార్టీ లోపల ఎప్పుడూ విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేస్తాం. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. వైసీపీని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ తెలిపారు. ఈరోజు మరొక్కసారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైయస్సార్‌ను అభిమానించే ప్రతి గుండెకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఇంకా వైయస్సార్‌ను ప్రేమించే ప్రతి గుండె, ఏ రాష్ట్రంలో ఉన్నా, ఆ ప్రతి గుండెకు ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ వైఎస్ జగన్ ప్రసంగాన్ని ముగించారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కేంద్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. వైయస్సార్ చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులర్పించిన వైఎస్ జగన్, ఆ తర్వాత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు.

# సంపద సృష్టిస్తేనే మెరుగైన సమాజం సాధ్యం

మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్- సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య-నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైకాపా హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమేనని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ పథకాల లబ్దిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ పథకాల పారదర్శకతతో అమలుకు, ఓనర్‌షిప్ తీసుకునేందుకు సంక్షేమ లేఖలు ఇవ్వాలని నిర్ణయించారు. పెట్టుబడుల గురించి ఆలోచించినట్లే... పేదల గురించి ఆలోచించాలని సూచించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. లబ్దిదారులకు ప్రతీ నెలా ఏం లబ్ది కలిగిందో తెలియజేయాలని సూచించారు. ఏ కుటుంబానికి ఏం లబ్ది కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలిండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటివి లబ్దిదారులకు తెలియాలని సూచించారు. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్దిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారన్నారు. మార్చి 9వ తేదీ నాటికి ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారని.. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయంబర్స్ చేసిందని వివరించారు.

# యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

మొదటిపేజీ తరువాయి

**ముంబై,మార్చి12 నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మూజ్‌ను దాటి భారత్‌కు చేరుకుంది. ఎటువైపు నుంచి క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి పోర్ట్‌కు చేరుకున్న తొలినౌక ఇదే కావడం విశేషం. అయితే హర్మూజ్ నుంచి రావడానికి ఇరాన్ పరోక్షంగా సహకరించిందని సమాచారం. హర్మూజ్ అంతరాయాలతో భారత్‌లో ఇంధన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో షెన్‌లాంగ్ విజయవంతంగా దేశానికి చేరడం, మరోవైపు భారత పతాక నౌకలు హర్మూజ్‌నుంచి వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. లైబీరియా జెండాతో ఉన్న షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడు రోజుల క్రితమే అది హర్మూజ్ ను దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మూజ్‌లో కనిపించాయి. ఆ తర్వాత అది జాడలేకుండా పోయింది. నౌకలోని సిబ్బంది ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ , ట్రాన్స్‌పాండర్లను స్విచ్ఛాఫ్ చేశారని తెలుస్తోంది.

# జిల్లాలో కౌన్సిలర్లు సర్పంచుల శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ప్రజల చేత నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచులు, పట్టణాల్లో కౌన్సిలర్లు ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేసి, వారి మెప్పు పొందాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. గురువారం స్థానిక కళ్యాణ సాయి గార్డెన్స్లో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, కౌన్సిలర్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంకు మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నూతనంగా ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులకు పలు కీలక సూచనలు చేశారు. మంత్రి తో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికను సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని చెప్పారు. ఇందులో భాగంగా జిల్లాలో ప్రజల చేత నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములై ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతిరోజూ ఉదయం 2 గంటల పాటు 20 నుంచి 30 ఇళ్లను సందర్శించి, ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. తద్వారా సమస్యలను పరిష్కరించి ప్రజల మెప్పు పొందాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం గొప్ప విషయమని ఆ పేరును అలాగే నిలబెట్టుకోవాలని సూచించారు. నిరంతరం ప్రజలతో మమేకం అవ్వడం ద్వారా ప్రజా ప్రతినిధులకు , ప్రజలకు మధ్య ఉన్న బంధం బలోపేతం అవుతుందన్నారు. మనం చేసే ఏ పనైనా పదిమందికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో నిర్వహించబోయే గ్రామ సభల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, గృహ జ్యోతి మహాలక్ష్మి ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అన్నింటిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అధికారులు కూడా ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును కంప్యూటర్లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు కూడా 15 రోజులకు మించి పెండింగ్లో ఉండకూడదని సూచించారు. ప్రభుత్వ అధికారులు కూడా జవాబుదారీగా పని చేయాలని ఎవరైనా పాల్పడే పనులు చేస్తే



సహించేది లేదని సూచించారు. ప్రజలు అందరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ ఒక గంట పాటు నడక అలవాటు చేసుకోవాలని సూచించారు. వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి మాట్లాడుతూ నూతనంగా గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తమ ఆఫీసులతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామాలు వార్డుల్లో నీటి వృధాను ఎలక్ట్రిసిటీ వృధాను అరికట్టాలని తెలియజేశారు. తమ పరిధిలో ఉన్న పాఠశాలలు ఆసుపత్రుల్లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి వనపర్తి జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచే విధంగా పనిచేయాలని సూచించారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రెండున్నర ఏళ్లలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ నెలలో నిర్వహించే గ్రామ సభల ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు బంధం దృఢంగా ఉండేందుకే సీఎం రేవంత్ రెడ్డి ఈ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తెచ్చారన్నారు. సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ, పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీనివాస్ గౌడ్, ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి, అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ, సర్పంచులు, కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ విజయవాడ గవర్నర్ ని జిఓ. నెంబర్. 3 ఇతర ఆదివాసి సమస్యల గురించి చర్చించడానికి వెళ్లిన ఆదివాసి సంఘాలు చందా లింగయ్య దొర

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 12.**

ఆదివాసి హక్కుల కోసం సంసిద్ధులు అవుతున్న జాతీయ ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ. జాతీయ చైర్మన్ శ్రీ చందా లింగయ్య దొర ఎక్స్ ఎమ్మెల్యే. జాతీయ కన్వీనర్ శ్రీ లకే రాజారావు ఎక్స్ ఎమ్మెల్యే, జాతీయ సలహాదారులు శ్రీ జె. పూర్ణచంద్ర రావు రిటైర్డ్ డిజిపి. శ్రీ పివి రమేష్ రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ శ్రీ బి పరంజ్యోతి లీగల్ అడ్వైజర్ మరియు అడ్వకేట్స్ ఫోరం చైర్మన్. రాష్ట్ర చైర్మన్ కోలక. లక్ష్మణమూర్తి ఎక్స్ ఎమ్మెల్యే , జనరల్ సెక్రెటరీ శ్రీ చల్లంగి .ఉమామహేశ్వరరావు ఎక్స్ ఎంపీపీ రాష్ట్ర కన్వీనర్ తెలంగాణ శ్రీ పాయం.సత్యనారాయణ ,ఉద్యోగ విభాగ రాష్ట్ర కన్వీనర్ శ్రీ కె.నాగేశ్వరరావు శ్రీ కె.జలంధర్ శ్రీకిట్లంగి ప్రసాద్



## పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 12.**

కొత్తగూడెం: ఈనెల 14 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి సమర్ధవంతంగా పరీక్షలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సన్నద్ధమవుతున్నందున పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగణంగా బస్సులు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో మనో ధైర్యాని నింపాలని కోరారు. పరీక్షా కేంద్రాల్లో గాలి, వెలుతురు సజావుగా ఉండేలా చూడాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, చల్లని మంచినీటి సదుపాయాన్ని కల్పించడంతో పాటు మూత్ర శాలలు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా అధికారులు చర్యలు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, మాణిక్యాల వినయ్, గుగులోత్ వంశీ, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, నాయకులు గణేష్, మనోజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బ్రిలియంట్ పాఠశాల నాలుగో వార్షికోత్సవం

### విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనాలకు ఫిదా అయినా లక్షేటిపేట్ న్యాయమూర్తి సాయికిరణ్

**దండేపల్లి మార్చ్-12(నేషనలిస్ట్ వాయిస్)**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మ్యాదరిపేట లోని బ్రిలియంట్ కిడ్స్ పాఠశాల నాలుగో వార్షికోత్సవం (ూాఅఅబఝశ్రీ ఖుఎ) ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా లక్షేటిపేట్ సెక్షన్ కోర్ట్ జెడ్జి సాయికిరణ్ పాల్గొని బ్రిలియంట్ విద్య సంస్థ లను ఉద్యశించి మాట్లాడుతూ ఎన్నో వందల మంది విద్యార్థులణు ఉన్నత స్థాయి లో నిలిపిన మరియు నిలుపగల ఏకేక విద్యలయం ఇది పిల్లలకు మరియు తల్లిదండ్రులకు దేవాలయం అన్నారు అనంతరం బ్రిలియంట్ సంస్థ చైర్మన్ సిరిపురం సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించే ఘనమైన వేడుక. జరుకోవడం అంటే విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం పెంపోందించడానికి దొహదా పడుతుందని ఇందులో నృత్యం, సంగీతం, ఆటలు, సైన్స్ మరియు ఆర్ట్ ప్రదర్శనలు ఉంటాయి. ఇది విద్యార్థుల అకడమిక్, క్రీడా విజయాలను గుర్తించి, వారి సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ, ఆనందోత్సాహాల మధ్య పాఠశాల వార్షిక ప్రగతిని ప్రదర్శణాలు చేశారు ఈ కార్యక్రమం లక్షేటిపేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కారకూరి సురేందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్ తులసిరామ్ మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీలు విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు





## వెలుగుమట్ల భూ బాధితులకు అండగా నిరాహార దీక్ష చేపట్టిన కల్వకుంట్ల కవిత

### - దీక్షకు సంఘీభావం తెలిపిన మల్లోజు శ్రీనివాస చారి

**ఇబ్రహీంపట్నం, 12 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఖమ్మం జిల్లా కేంద్రంలోని వెలుగుమట్లలో భూదాన్ భూ బాధితులకు మద్దతుగా అంబేడ్కర్ భవన్ వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన నిరాహార దీక్షకు రంగారెడ్డి జిల్లా,యాచారం మండలం,మాల్ గ్రామానికి చెందిన మల్లోజు శ్రీనివాస చారి సంఘీభావం తెలిపారు.డీఎస్పీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ తో కలిసి సోమవారం రాత్రి ఆమె దీక్ష ప్రారంభించిన విషయం విదితమే.ప్రభుత్వ చర్యల వల్ల సుమారు 600 ఇళ్లు బుల్డోజర్లతో కూల్చివేయబడగా దాదాపు 2 వేల మంది ఒక్కరాత్రిలోనే నిరాశ్రయులయ్యారని ఈ సందర్భంగా శ్రీనివాస చారి తెలిపారు.బాధితుల్లో అధికంగా సమాజంలోని బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలే ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నిరాహార దీక్షలో అమరవీరుల ఆశయ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర సాయి రామ్,తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అజయ్,రవి కుమార్,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**నెక్కొండ 12 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 2025–2026 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి చల్ల రగోతం రెడ్డి హాజరై మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఈనెల 14వ తేదీ శనివారం నుండి ప్రారంభమయ్యే పరీక్షలకు హాజరై పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు. విద్యార్థులు పదవ తరగతిని తొలిమెట్టుగా భావించి మంచి ఉన్నతమైన ఫలితాలు సాధించి పాఠశాలకు వారి యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో ఎన్నో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని ఉన్నతమైన చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని, ఈ సందర్భంగా పరీక్ష రాయబోయే విద్యార్థులకు ముందస్తుగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## సూరారంలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

### పదేళ్ల పాఠశాల ప్రయాణం వెలకట్టలేని స్నేహాలు

### కన్నతండ్రిలా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు

**ప్రజా సాక్షి/ చిన్నశంకరంపేట మార్చి 12 గురువారం**

చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని సూరారం ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత బహుదేగ్యాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ఉపసర్పంచ్ రావణ బో యిన మల్లేశం, మరియు పాలకవర్గం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఈ వీడ్కోలు సమావేశం కేవలం వేడుకగానే కాకుండా ఆత్మీయ కలయికంగా మారింది. పాఠశాల ప్రాంగణంలో గడిపిన ప్రతిక్షణం విద్యార్థుల కళ్ళ ముందు కదలడాదాయి. తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నప్పుడు పలువురి కళ్ళు చేమార్చి విద్యార్థుల తరగతి గదిలో సందడి ఆటస్థలంలో కేరింతలు భోజనాలు పంచుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఒకరు ఒకరు కౌగిలించుకొని వీడ్కోలు చెప్పుకున్నారు. రేపు పాఠశాల గంట మోగితే తాము ఇక్కడ ఉండమన్న ఆలోచన వారిని కలిసి వేసింది. అయితే తమ సీనియర్ల భవిష్యత్తు బంగారు మయంగా ఉండాలని 9వ తరగతి విద్యార్థులు ఆకాంక్షించి వారిని సాగనంపు ఉన్నారు. వీడ్కోలు అంటే విడిపోవడం కాదు కొత్త శిఖరాలను అధిరోహించేందుకు. చేసే మరో ప్రయాణం అని ఉపాధ్యాయులు విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెచ్ఎం సాయి రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు గ్రామ పెద్దలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## రంజాన్ పండుగ సందర్భంగా తోఫా పంపిణీ

### కీ,,శే,, శ్రీ కొక్కిరాల రఘుపతి రావు గారి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా

**దండేపల్లి మార్చ్-12(నేషనలిస్ట్ వాయిస్)**



మంచిర్యాల శాసనసభ్యులు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో తేదీ: 13–03–2026 శుక్రవారం రోజున ఉదయం: 9:00 గంటలకు హాజీపూర్ మండలంలోని,ఉదయం:10:00 గంటలకు దండేపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో .ఉదయం: 11:00 గంటలకు లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఐ ఐబీ గెస్ట్ హౌస్ వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం కలదు.ముస్లీం సోదరీమణులందరూ మీ వద్ద ట్రస్ట్ కార్డు తీసుకుని రాగలరు.కావున కౌన్సిలర్లు, స్వరంచులు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొనలని,, దండేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు కోరారు

# సంపాదకీయం

## ధాన్యం ఎగుమతి, దిగుమతులను సమీక్షించాలి !

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలతో ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయాయి. ఓ రకంగా ఇది మనం సంక్షోభాన్ని సరిదిద్దుకునే సమయంగా భావించాలి. ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నా భారత్ ఈ దశలో వీటిపై పునరాలోచన చేయాలి. దేశీయంగా పప్పు ధాన్యాలు, నూనె ధాన్యాలు విపరీతరంగా పండుతున్నా, రైతులకు కనీస మద్దతు ధరలు చెల్లించడం లేదు. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేయడం లేదు. తెలంగాణలో శనగ, మక్కజొన్నలకు డిమాండ్ లేకుండా పోయింది. శనగ కొనుగోళ్లపై స్పష్టత కరవైంది. రైతులు సాగుచేసిన శనగ పంటకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ పంటను నిల్వ ఉంచుకున్న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఈ దశలో దేశీయంగా ఆయా రాష్ట్రాల్లో పండుతున్న పంటలను కొనుగోలుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, ప్రజలకు సరసమైన ధరల్లో అందించాలి. అదేవిధంగా దిగుమతులపై పూర్తి ఆంక్షలు విధించాలి. నూనెలు, పప్పులను దిగుమతి చేసుకోవడం తక్షణం ఆపాలి. గత కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి మూడు పద్దులను అంటే రూ.60 వేల కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని సమాచారం.. ఈ సంవత్సరం అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం బడ్జెట్లో ధరల స్థిరీకరణ కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి కొనాల్సిన కందులు, శనగలు, పెసలు, మొక్కజొన్నలు లాంటి 25 రకాల పంటలను కొనడానికి నిరాకరించింది. దేశంలోని 24 వేల స్థానిక మార్కెట్లు, 125 ప్రత్యేక మార్కెట్ల నిర్వహణను వదిలేయడం సరైనది కాదు. నిజానికి ధాన్యం సేకరణ, తిరిగి ప్రజలకు వాటిని ఆహార ధానా÷-యల రూపంలో చేరవేయడంలో పక్కా ప్రణాళిక లేకుండా పోయింది.ప్రైవేటు వ్యక్తులు కంపెనీలు, మార్కెట్లు పెట్టుకునేందుకు అనుమతించే బిల్లును గత ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుంది. గత రెండు సంవత్సరాలుగా వరి ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, ఉల్లిపాయలు, కోకో లాంటి పంటలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలకు కొనేవారే లేకుండా పోయారు. తక్కువ ధరలకు రైతులు అమ్ముకోవలసి వస్తున్నది. నిజానికి వ్యవసాయ విధానం సక్రమంగా ఉంటే, అనవసరపు దుబారా ఖర్చులు తగ్గించి, దేశీయంగా పంటలను ప్రోత్సహించి, ఉన్న పంటలను కొనుగోలు చేయాలి. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నిత్యాసవరాలు సరఫరా చేసే వ్యవస్థను రూపొందించాలి. దీంతో దేశంలో ఆకలి బాధతలు తగ్గడంతో పాటు, కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. కానీ గొప్పలు చెబుతున్న బిజెపి నేతలు ఒక్కరు కూడా సమగ్ర వ్యవసాయ విధానంపై ఆలోచన చేయడం లేదు. పంటలు పండుతున్నా, సామాన్యులకు ధరలు అందడం లేదు. అలాగే ఇబ్బడి ముబ్బడిగా దిగుమతులు పెంచేస్తున్నారు. ఉన్న వ్యవసాయాన్ని నాశనం చేసే చట్టాలు చేయడం, పార్లమెంట్, అసెంబ్లీల్లో వ్యవసాయ ధరలు లేక రైతులు బాధపడుతున్నారని మొసలి కన్నీరు కార్చడం అలవాటైపోయింది. ఇకపోతే న కిలీ విత్తనాలు కూడా రైతులను నట్టేట ముంచుతున్నాయి. విత్తనాలు అమ్మిన కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు.కంపెనీ దగ్గర కొన్న విత్తనాలు సరిగ్గా మొలవకపోయినా, తగిన దిగబడి రాకపోయినా తర్వాత వ్యవసాయ సీజన్ లోపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని 2001 విత్తన బిల్లులో ఉంది. కానీ ఈ తాజా బిల్లు ప్రకారం కంపెనీ విత్తనాలు రెండుసార్లు మొలవకపోయినా, సరైన దిగుబడులు రాకపోయినా ఆ రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించనవసరం లేదు. మూడవసారి ఆ కంపెనీ విత్తనాలు విఫలమైతే ఆ కంపెనీ ప్రభుత్వానికి ఫెనాల్టీ చెల్లించాలని బిల్లులో ఉంది కానీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేదు.పంటల బీమా చట్టం' కార్పొరేట్ కంపెనీలకు ధీమా కల్పిస్తున్నది కానీ రైతులకు కాదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆపరేషన్ గైడ్‌లైన్స్ మాత్రం వివరంగా ఉన్నాయి. ఆచరణలో ఈ పద్దు కింద ప్రతి సంవత్సరం కేటాయించే రూ.15 వేల కోట్లలో ఐదు వేల కోట్లు కూడా రైతులకు చేరడం లేదు. రూ.10 వేల కోట్లను కార్పొరేట్ బీమా కంపెనీలు మింగేస్తున్నాయి. వాతావరణం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంటేషన్‌లో ప్రైవేట్ కంపెనీల డేటాను వాడుతున్నారు. ప్రభుత్వ వ్యవసాయ బీమా కంపెనీలు డమ్మీలుగా మిగిలిపోతున్నాయి. ప్రైవేట్ కంపెనీదే పెత్తనం, వారే దోచేస్తున్నారు.వ్యవసాయానికి సంబంధించి పురుగు మందులలో అత్యంత దోపిడి జరుగుతున్నది. 100 రూపాయల మందుని వెయ్యి రూపాయలకు, 300 రుపాయలది 3 వేలకు అమ్ముతూ వ్యాపారస్తులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. దీనికి కారణం 'నూతన పురుగు మందుల విధానం'లో ఎం.ఆర్.పి విధానం పాటించాలని లేకపోవడమే. పురుగులను చంపడానికి ఆ ద్రావకంలో ఎంత శాతం మందు ఉండాలో అది ఉండక పోయినా వ్యాపారస్థులను అడిగేవారు లేరు. ఇలాంటి సమస్యలన్నీ చర్చించాలి. ఇందుకు తగిన సమయం ఇదే. సమగ్ర వ్యవసాయ విధానం,ఎగుమతులు దిగుమతులపై చర్చించాలి. దేశీయ పంటలను పండించుకుని తినేలా వ్యవస్థీకృత పద్ధతిని తీసుకుని రావాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలపడుతుంది. మన రైతులు ఆనందంగా ఉంటారు.

# జై గోమాత - గో సంపదే దేశ సౌభాగ్యం

గోవర్ధనగిరిని ఎత్తి గోపాలకృష్ణుడు ప్రళయ వర్షం నుండి వేల వేల గోవులను రక్షించాడు. గోవులంటే గోపాలకృష్ణునికి అమితమైన ప్రేమ. గోమాతను గౌరవించడం ప్రాచీన కాల సాంప్రదాయం. 'గోవు' అనగానే భారతీయులలో ఎక్కడాలేని పవిత్రభావం కలుగక మానదు. దాదాపు ఐదు వేల సంవత్సరాల కాలం నాడే కృష్ణుగవానుడు గోవులను కాసేవాడు. పూజనీయమైనవి. పవిత్రమైనటువంటివి గోమాతలు. గోమాతను పూజించడం, గోమాతను గౌరవించడం మన విధి. అంతేగానీ గోవధ కిరాతకం. గోమాంస భక్షణ మహాపాపకార్యం. ఇటువంటివి నిషేధించాలి. శిశువు పుట్టగానే తల్లి పాలు ఇస్తుంది. తల్లిపాలు లేకపోతే శిశవులకు ఆవుపాలే శరణ్యం. ఆవుపాలల్లో సమృద్ధిగా విటమిన్లు, పోషకాహారం అధికంగా వున్నాయి. గోమూత్రం ఆయుర్వేదంలో ప్రాముఖ్యత వహించింది. గోమాత సౌభాగ్యం సృష్టిలో శుభప్రదం. మానవుని ఆరోగ్యమునకు ఉపయోగపడు దేవతా స్వరూపం కల జంతువు 'గోమాత'. ఆవుపాలు, నెయ్యి, పెరుగు, మజ్జిగ, మూత్రము లేదా పంచికం- ఇవన్నీ మానవునికి ఆరోగ్యకారిగా ఉపయోగపడతాయి. వృద్ధులకు ఆరోగ్యం క్షీణించినవారికి ఆవుపాలు శ్రేష్టమైనవి. ఆయుర్వేంలో ఆవుపాల విశిష్టత వివరించడం విదితమే. శ్రీకృష్ణుడు శ్రీమద్భవగద్గీతలో 11వ అధ్యాయంలో ఎక్కడ గోవులు రక్షించబడతాయో అక్కడ సౌభాగ్యం వెల్లివిరుస్తుందని, స్వర్గలోక యోగం సంప్రాప్తిస్తుందన్నారు. వేయి అశ్వమేధ యాగాల ఫలితం ఒక్క గోవును కాపాడడం ద్వారా లభిస్తుంది. అందుకే అందరూ గోమాతను రక్షించాలి. గోమాతను గౌరవించాలి. గోమాతను పూజించాలి. గోమాత సౌభాగ్యమే మన దేశ సౌభాగ్యంగా భావించాలి. శ్రీకృష్ణుడు గోమాత రూపంలో కనిపించే ప్రత్యక్షదైవం. క్షీర సాగర మథనంలో కామధేనువు గోమాత గనుక మనం ప్రతినిత్యం గోమాతను పూజించాలి. గోసంరక్షణ బాధ్యతలు తీసుకున్నవారికి శుభప్రదం కాగలదని పెద్దల అభిప్రాయం. గోమాత రూపంలో కనిపిస్తున్న కామధేనువు మనకు కల్పతరువు లాంటిది. ఎక్కడ గోహత్యలు జరిగి శుభాశుభాలు జరుగవో.. అక్కడ మానవుల అభివృద్ధి కూడా క్షీణిస్తుందంటారు. సమస్త ప్రజలు తమ వంతు కర్తవ్యంగా గోమాతను పవిత్ర దేవతగా పూజించాలి. అటువంటి పుణ్యకార్యంలో మానవులు పాలు పంచుకోవాలి. గోమాత సంరక్షణ మన కర్తవ్యంగా భావించాలి. సమస్త దేవతా స్వరూపమైన గోమాత విశిష్టతను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి. గోశాలలు విరివిగా ఏర్పాటు చేసి గోవులను పెంచాలి. ఎక్కడ గోవులు పూజింపబడతాయో అక్కడ శుభములు సౌభాగ్యములు, సిరిసంపదలు వెల్లివిరుస్తాయి. అనాథ ఆశ్రమాలలో, వృద్ధాశ్రమాల్లో గోవులను పెంచి గోశాలలు ఏర్పాటుచేయడంవలన ప్రయోజనమే కదా. గోమాత శరీరములో దేవతా స్వరూపాలు అనేకం వున్నాయి. గోమయం ఆవుపేడలో రోగక్రిముల్ని చంపే గుణం వుంది. చర్మ సౌందర్యానికి, దంతధావనానికి దీనిని ఉపయోగిస్తారు. గోమూత్ర సేవనం వలన అనేక రోగాలు నశిస్తాయి. ఆవు నెయ్యి యజ్ఞాలకు, హోమాలకు ఉపయోగిస్తారు. ఆవు నెయ్యి పవిత్రమైనది. గోరక్షణ, గోమహత్యం ప్రతి ఒక్కరూ గ్రహించాలి. గోమాత సౌభాగ్యమే మన కర్తవ్యంగా భావించాలి



# పటాన్చెరులో అంబరాన్ని అంటిన మహిళా దినోత్సవ సంబరాలు: ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్:**



జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జనసంద్రంగా జరిగిన మహోత్సవంమహిళా ఆరోగ్యమే లక్ష్యం హెచ్ పి వి వ్యాక్సిన్‌కు ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపుకేజీ నుంచి పీజీ వరకు పటాన్చెరులో ప్రభుత్వ విద్యా వసతులువంటిల్లు నుంచి అంతరిక్షం వరకు మహిళా సత్తా: మంజుశ్రీ జయపాల్ రెడ్డిప్రతి మహిళా విజయం వెనుక మరో మహిళా త్యాగం: డాక్టర్ గూడెం కిరణ్మయిక్రీడా, సాంస్కృతిక పోటీల్లో మెరిసిన మహిళలకు బహుమతులు.పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. నియోజకవర్గం నలుమూలల నుంచీ తరలి వచ్చిన మహిళలతో కార్యక్రమ ప్రాంగణం నిండిపోగా, ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలోచింపజేసిన ఉపన్యాసాలు, బహుమతుల పంపిణీ వేడుకలు మహిళలను ఉత్సాహపరిచాయి.పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజాప్రతినిధులు, వేలాదిమంది మహిళలు పాల్గొని సభను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో మహిళ చదువు అంటే ఒక తరం పురోగతి సాధించినట్టేనని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం ప్రభుత్వం అందిస్తున్న హెచ్ పి వి వ్యాక్సిన్‌ను బాలికలతో ప్రారంభించి మహిళలందరూ వేయించుకోవాలన్నారు.అవసరమైతే పటాన్చెరు నియోజకవర్గంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి మహిళకు వ్యాక్సిన్ అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గత 25 సంవత్సరాలుగా పటాన్చెరును కేంద్రంగా చేసుకుని మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే జ్ఞప్తి చేసుకున్నారు. పటాన్చెరులో వర్జ ఆడబిడ్డకు ఉన్నత విద్య అందేలా కేజీ నుంచి పీజీ వరకు ఆధునిక వసతులతో ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని మహిళలు, బాలికలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ వంటిల్లు నుంచి అంతరిక్షం వరకు మహిళలు తమ సత్తా చాటుతున్నప్పటికీ, మరోవైపు గృహ హింస కేసులు కలచివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం



చేశారు. మహిళలపై దృక్పథంలో మార్పు ప్రతి ఇంటి నుంచే మొదలుకావాలని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి వేల కోట్లు కేటాయించి అనేక పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు.ప్రముఖ వైద్య నిపుణులు, ఎమ్మెల్యే కోడలు డాక్టర్ గూడెం కిరణ్మయి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా విజయం వెనుక ఎన్నో మహిళల త్యాగం దాగి ఉంటుందని చెప్పారు.మహిళ ఆర్థికాభివృద్ధి, ఉన్నత అవకాశాలు సాధించేందుకు కుటుంబం, సమాజం సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. కుటుంబానికి వెన్నెముకలా నిలిచే మహిళ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్ పి వి వ్యాక్సిన్‌ను తప్పకుండా వేయించుకోవాలని, అవసరమైతే జిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుంచే మహిళల పట్ల గౌరవం, సముచిత ప్రవర్తనపై అవగాహన కల్పించాలి అని ఆమె సూచించారు. అనంతరం డాక్టర్ కవితా రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆర్తి, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి తదితరులు మహిళా సాధికారత, ఆరోగ్యం, విద్యాభివృద్ధిపై ప్రసంగించారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్వయంసహాయక సమూహాల సభ్యులు, వివిధ సంఘాల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సూరారంలో ఘనంగా వీడ్కోలు జ్ఞాపకాల వేదిక

### పాఠశాల జ్ఞాపకాల ప్రయాణం వెలకట్టలేని స్నేహబంధం

### కన్నతండ్రిలా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు

**నేషనలిస్ట్ వాయిస్ చిన్నశంకరంపేట మార్చ్12 గురువారం**

చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని సూరారం ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత బహుదేగ్యాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ఉపసర్పంచ్ రావణ బో యిన మల్లేశం, మరియు పాలకవర్గం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఈ వీడ్కోలు సమావేశం కేవలం వేడుకగానే కాకుండా ఆత్మీయ కలయికంగా మారింది. పాఠశాల ప్రాంగణంలో గడిపిన ప్రతిక్షణం విద్యార్థుల కళ్ళ ముందు కదలడాదాయి. తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నప్పుడు పలువురి కళ్ళు చేమార్చి విద్యార్థుల తరగతి గదిలో సందడి ఆటస్థలంలో కేరింతలు భోజనాలు పంచుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఒకరు ఒకరు కౌగిలించుకొని వీడ్కోలు చెప్పుకున్నారు. రేపు పాఠశాల గంట మోగితే తాము ఇక్కడ ఉండమన్న ఆలోచన వారిని కలిసి వేసింది. అయితే తమ సీనియర్ల భవిష్యత్తు బంగారు మయంగా ఉండాలని 9వ తరగతి విద్యార్థులు ఆకాంక్షించి వారిని సాగనంపు ఉన్నారు. వీడ్కోలు అంటే విడిపోవడం కాదు కొత్త శిఖరాలను అధిరోహించేందుకు. చేసే మరో ప్రయాణం అని ఉపాధ్యాయులు విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెచ్ఎం సాయి రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు గ్రామ పెద్దలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# డగ్స్ నిర్మూలన లక్ష్యంగా విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ...

**నేషనలిస్ట్ వాయిస్మార్చి 12, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం లక్ష్యంగా పోలీసులు విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని ఎస్కేటీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, నార్కోటిక్ డిఎస్పి బి రమేష్ పాల్గొని విద్యార్థులకు క్రికెట్ బ్యాట్లు, బాల్స్, వాలీబాల్ నెట్‌లు వంటి క్రీడా వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత తమ సమయాన్ని క్రీడలు, చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రీడల ద్వారా శారీరక-మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, తహసిల్దార్ మనిధర్, మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉపేందర్, ఎస్సై రాజేష్, అశ్వాపురం ఉపసర్పంచ్ తుళ్లూరి ప్రకాష్, అంగన్వాడి సూపర్వైజర్ స్నేహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల స్వయం సమృద్ధి కి కృషి చేయాలి

అభివృద్ధిలో సర్పంచుల పాత్రే కీలకం..
బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడుదాం..
గ్రామానికి సర్పంచ్ సుప్రీం..ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై అవగాహన పెంచుకోవాలి.
99 రోజుల కార్యాచరణలో భాగస్వాములవ్వాలి..
ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి..
విధులు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలి..
ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కరించాలి..
కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని.. విధులు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి గ్రామాల స్వయం సమృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు.గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని సర్పంచులకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు హాజరై.. 99 రోజుల కార్యాచరణలో చేపట్టాల్సిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై ప్రసంగించారు.. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయ- వ్యయాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ తదితర అంశాలపై సర్పంచులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరిచేలా నాణ్యమైన విద్య వైద్యం అందించడంతోపాటు పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పన్నుల వసూలుతో పాటు సొంతంగా ఆదాయం పెంచుకోవాలని సర్పంచులకు సూచించారు. ఆదాయం పెంపుపై దృష్టి పెట్టి గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సమావేశాలు గ్రామసభలు నిర్వహిస్తూ.. నిత్యం వార్డులను పర్యవేక్షిస్తూ సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని సూచించారు. బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సర్పంచులు వార్డు సభ్యుల సహకారంతోనే పేదలకు సక్రమంగా అందుతాయని పేర్కొన్నారు. గ్రామానికి సర్పంచి సుప్రీమ్ అని ఉద్ఘాటించారు అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను ప్రగతి పథంలో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పుట్టిన ప్రాంతానికి సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టమని ఆ విధంగా భావిస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసి పది తరాలకు గుర్తుండిపోయేలా సర్పంచులు పనిచేయాలన్నారు. గ్రామ సర్పంచులు అన్నీ తామై వ్యవహరిస్తూ ప్రజలకు భరోసా నింపాలన్నారు. ప్రజలకు మరింత చేరువ కావాలి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో సగానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. తెల్ల రేషన్ కార్డుల జారీ చేపట్టామన్నారు. సర్పంచులు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణలో అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక బృహత్తర కార్యక్రమమని దీన్ని సర్పంచులు అంత చక్కగా వినియోగించుకోవాలని సూచించారు.

**గాంధీ స్ఫూర్తితో ముందుకు సాగాలి**

భారతావానికి పల్లెలే పట్టుకొమ్మలు అన్న గాంధీజీ మాటలను స్ఫూర్తిగా తీసుకొని 99 రోజుల కార్యాచరణలో భాగస్వాములు కావాలన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని.. గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఇది సదా అవకాశమని.. నూతన సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందినవారు , ఉన్నత స్థానాల్లో నిలిచిన వారి సహకారం తీసుకొని గ్రామపంచాయతీలను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అందరి సహకారంతో గ్రామాలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా లిపలువురు అధికారులులి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూస్తూ.. అన్ని శాఖల అధికారుల సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. వివిధ అంశాలపై సర్పంచులకు పురుష సాయిలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, డిపిఓ జగదీశ్వర్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఆర్డిఓ శ్రీధర్, డీఏవో భాగ్యలక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

ప్రజలకు సేవా దృక్పథంతో వైద్యం చేయాలని సూచన
కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్. వీర్లపల్లి శంకర్

**శంషాబాద్. మార్చ్ 12. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లీమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రారంభించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహారెడ్డి తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. శంషాబాద్ పట్టణంలోని తొండుపల్లి ఓఆర్ఆర్ ఎగ్జిట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రిని గురువారశీ ప్రారంభించిన అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూలిమ్స్ ఆసుపత్రి యజమాని డాక్టర్ రామరాజు దంపతులను ను అభినందించారు.ఆసుపత్రి ఏర్పాట్లు, వైద్య సదుపాయాలను వారు పరిశీలించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ముఖ్య లక్ష్యంగా పని చేయాలని, ముఖ్యంగా పేద ప్రజలకు అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించే విధంగా ఆసుపత్రి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని బట్టి సూచించారు . స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అలీమ్స్ ఆస్పత్రి ప్రజల ఆదరాభిమానాలను చురగొంటూ అంచలంచెలుగా ఎదగడం సంతోషించేదగ్గ విషయమని పేర్కొన్నారు . ప్రజలతో పాటు పేద ప్రజలకు అందిస్తున్న సేవలను ఇదేవిధంగా కొనసాగించాలని ప్రకాష్ గౌడ్ సూచించారు. షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ డాక్టర్ రామరాజు బృందం సేవా దృక్పథంతో పనిచేయడం వల్లనే వారికి మంచి ఆదరణ లభిస్తుందని వైద్యం నారాయణ అనే నానుడిని నిజం చేసే విధంగా వైద్యులు సేవలందించాలని సూచించారు. వైద్యం కోసం వచ్చే రోగులకు డాక్టర్ భగవంతుడు లా కనిపిస్తాడని ఆ గౌరవాన్ని అదేవిధంగా కొనసాగించేలా వైద్యాన్ని అందించాలని శంకర సూచించారు. డాక్టర్ దిద్యాల రామరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని తక్కువ ధరకు అందించాలని దృక్పథంతో ఈ ప్రాంతంలో గుండెకు సంబంధించిన ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 24 గంటల పాటు అందరూ వైద్యులు అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రిని తీర్చిదిద్దడం జరిగిందని ఆధునిక వైద్య



పరికరాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ నాయకులు దూడల వెంకటేష్ గౌడ్. కుడిగంటి చంద్రారెడ్డి. నీరటి రాజు ముదిరాజ్. మాజీ ఎంపీపీ జిద్యాల జయమ్మ శ్రీనివాస్ . దండు ఇస్తారి. జహంగీర్ ఖాన్. మేకల వెంకటేష్ ముదిరాజ్. మురళి యాదవ్. అజయ్. కుమార్. నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్. జల్లపల్లి నరేందర్. సంజయ్ యాదవ్. సతీష్. శ్రావణ్ కుమార్ గౌడ్. పగడాల శ్రీనివాస్ గౌడ్. లింగం యాదవ్. సాకలి యాదయ్య. శేఖర్ గుప్తా. గుడాల కృష్ణ. కోనమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ పై అవగాహన సధస్సు



**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 12, పినపాక ప్రతినిధి.**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట అనే ఉద్దేశంతో ఈగల్ ఫోర్స్ తెలంగాణ వారి సౌజన్యంతో అశ్వాపురం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామ పంచాయతీ కార్యాలయం లో మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డీ ఎస్పీ బీ.రమేష్, సీఐ అశోక్ రెడ్డి, ఏఎస్సై రామచంద్రా రెడ్డి, సర్పంచ్ మచ్చా నరసింహారావు, ఉప సర్పంచ్ గాడిద మహేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి భయాలకు లోను కావొద్దు డి వై ఈ ఓ

**తిరువూరు, నేషనలిస్ట్ వాయిస్**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా, మానసిక ఒత్తిళ్లకు లొంగకుండా పరీక్షా కేంద్రాలలో పరీక్షలు వ్రాయాలని అందుకు కావలసిన సౌకర్యాలు, ఏర్పాట్లు, పరీక్ష కేంద్రాలలో సిద్ధం చేశామని తిరువూరు డివైఈవో శ్యామ్ సుందర్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. గురువారం నాడు మును కుళ్ళ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలను డి వై ఈ ఓ శ్యాంసుందర్ ఆకస్మికంగా సం దర్శించారు. ఈ సందర్భంగా డి వై ఈవో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యి విద్యార్థులను ఉద్దేశించి వారి భయాన్ని పోగొట్టి మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరవడం గురించి కొన్ని సూచనలు చేశారు. పరీక్ష హాల్లో పరీక్షలు రాసేటప్పుడు పాటించాల్సిన నియమ నిబంధనలు తెలియజేశారు. ఓ ఎం ఆర్ షీట్ గురించి అవగాహన కల్పించారు. మంచి క్రమశిక్షణతో విద్యార్థులు పరీక్ష వ్రాసి మంచి ఫలితాలు సాధించాలని డివైఈవో శ్యాంసుందర్ విద్యార్థులకు సూచించారు. అలాగే ముష్టికుంట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కూడా డివైఈవో శ్యామ సుందర్ సందర్శించారు.



# రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా పొన్నం అశోక్ గౌడ్ గెలుపు పై సంబరాలు

**కరీంనగర్ లీగల్ నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా పొన్నం అశోక్ గౌడ్ విజయం సాధించిన సందర్భంగా కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యం లో జిల్లా కోర్టు న్యాయవాదుల సమావేశ మందిరంలో గురువారం మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పొన్నం అశోక్ గౌడ్ గెలుపు కోసం కృషి చేసిన న్యాయ వాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా అశోక్ గౌడ్ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తున్నామని అన్నారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ బాధ్యులు భుక్య రజనీస్, కొత్త ప్రకాశ్, కొత్తకొండ శంకర్, సృజన్, గౌతం రాజ్, సీనియర్ న్యాయవాదులు పి ప్రభాకర్ రావు, కూర శ్రీనివాస్ రెడ్డి, బొమ్మ పవన్, పి సజన్, బి నర్సింహా రెడ్డి, టి పవన్, దేవ కిషన్, కే భూమయ్య, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# 14 న జరిగే అంజన్న ఆశీర్వాద యాత్రకు తరలిరండి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్మికులకు జేఏసీ చైర్మన్ చాడ ఆనంద్ పిలుపు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఈనెల 14న చేపట్టనున్న కొండగట్టు అంజన్న స్వామి ఆశీర్వాద పాదయాత్ర లో కార్మికులంతా పాల్గొనాలని ఉమ్మడి జిల్లా కార్మిక జేఏసీ చైర్మన్ చాడ ఆనంద్ కోరారు . ఈ మేరకు గురువారం రోజున చాడఆనంద్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 14వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు కరీంనగర్ చైతన్యపురి సమీపంలోని మహాశక్తి ఆలయం వద్ద నుండి ఘనంగా ప్రారంభమై కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు జరుగుతున్న ఈ పాదయాత్రలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ద్వారా కార్మికుల ఐక్యత మరింత బలపడటంతో పాటు సామాజిక చైతన్యం పెంపొందించి ప్రజా సమస్యలపై అవగాహన పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్మికులు పాదయాత్రకు మద్దతు తెలుపుతూ కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కరీంనగర్ పట్టణంలో ఉన్న కార్మికులు మరియు కార్మిక సంఘాల నాయకులు ఉదయం మహాశక్తి ఆలయం వద్దకు చేరుకోవాలని, అలాగే మిగతా మండలాలు, గ్రామాలలో ఉన్న కార్మిక నాయకులు పాదయాత్రకు మార్గమధ్యంలో స్వాగతం పలుకుతూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ చాడా ఆనంద్ ఈ ప్రకటనలో కోరారు.

# ఉపాధి హామీ కార్మికుల చెమట కు గౌరవం ఇవ్వాలి

### పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి

### భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనోపాధికి బలమైన ఆధారం అయిన గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 125 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలని ప్రభుత్వం చట్టబద్ధంగా నిర్ణయించింది.ఈ చట్టం వల్ల లక్షలాది మంది పేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి.కానీ ప్రస్తుతం ఉపాధి హామీ కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు.పని చేసిన తర్వాత కూడా వేతనాలు నెలల తరబడి రావడం లేదు.పని ప్రదేశాల్లో తాగునీరు,నీడ విశ్రాంతి స్థలం,ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సమయానికి రాకపోవడం వల్ల పనులు ఆగిపోతున్నాయి.అదే విధంగా ఫేస్ గుర్తింపు కోసం పని కి ముందు,తర్వాత ఫోటో తీసి అప్లోడ్ చేయడానికి సిగ్నల్స్,సాఫ్ట్వేర్ ప్రాబ్లం వల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయి. ముదురుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని వేసవి భత్యం కూడా ప్రతి కార్మికునికి కల్పించాలి.అదేవిధంగా 125 రోజులు పనిని కల్పించే ఆలోచన కింద ప్రభుత్వానికి ఉన్నట్లయితే దానికి కావలసిన బడ్జెట్ ను ఏర్పాటు చేయాలని,ఈ విషయాన్ని కేంద్ర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు చర్చించి కార్మికులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరడం జరిగింది.



# వడాయిగూడెం మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా 'స్వపరిపాలన దినోత్సవం

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 12**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయి గూడెం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో "స్వపరి పాలన దినోత్సవ" వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు జి.స్వప్న అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నీల శిరీష ఓంప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ నీల శిరీష ఓంప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.పాఠశాల విద్యార్థులే కలెక్టర్ గా,డి ఈ ఓ.గా ప్రధానోపాధ్యాయులు గా ఉపాధ్యాయులుగా,ప్రజా ప్రతినిధులుగా మారి పాఠశాల బాధ్యతలను నిర్వహించడం విద్యార్థులు తరగతులు బోధించడం, క్రమశిక్షణను పర్యవేక్షించడం వంటి పనుల ద్వారా తమలోని ప్రతిభను చాటుకున్నారు."నేటి విద్యార్థులే రేపటి పౌరులు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. భవిష్యత్తులో మన గ్రామం నుండి గొప్ప నాయకులు,అధికారులు రావాలి"అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుక్కల శంకర్ యాదవ్ పంచాయితీ కార్యదర్శి కేతావత్ ఆమని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న, ఉపాధ్యాయ బృందం పి.సుభాషిణి డి.సునీత కోట మాధవి,ఏ ఏ బి సి.చైర్మన్ నోముల యాదమ్మ సభ్యులు వార్డు సభ్యులు బబ్బూరి సబిత,పబ్బాల ఉమా,చుక్కల దుర్గయ్య యాదవ్,కోట దీప,కోట సుధాకర్,కోట సుధావాణి, బబ్బూరి భరత్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ బబ్బూరి శంకర్ గౌడ్,ముద్దసాని ఉపేందర్ గౌడ్,నీల భారతమ్మ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోస్ట్ కార్డుల ఉద్యమం

### కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్

**నేషనలిస్ట్ వాయిస్:కోరుట్ల, మార్చి 12:**

ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టినట్లు కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణమే లక్ష్యంగా గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి సౌజన్యంతో "పోస్ట్ కార్డు ఉద్యమం" ప్రారంభిం చారు. ఈసందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రారంభించిన ప్లాస్టిక్ రహిత సమాజం కోసం చేపట్టిన ఉద్యమం హర్షణీయమని, ఇది సమాజానికి ఎంతో దోహదపడుతుందన్నారు. భావి తరాలకు ఆరోగ్యకరమైన, శుభ్రమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యవసరమని వెల్లడించారు.ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగశీ తగ్గించి, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ జాయింట్రట్ సెక్రటరీ చిలివేరి రాజశేఖర్, లేడీ రిప్రెసెంటేటివ్ అంబల్ల నాగ నిర్మల, బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పాత్ర కీలకం

- జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుదాం
- పరిపాలన విధానంపై అవగాహన పెంచుకోవాలి
- 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొనాలి
- కార్పొరేటర్లు, కౌన్సిలర్ల శిక్షణలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

నగరం పట్టణాల అభివృద్ధిలో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పాత్ర కీలకమని, అందరం కలిసికట్టుగా జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుదామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక" 90 రోజుల కార్యాచరణలో భాగంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పలు అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ప్రజల కోసం అందించే సేవా కార్యక్రమాలు, పథకాల గురించి పి.పి.టి ద్వారా వివరించారు. మున్సిపల్ చట్టాలు, మున్సిపాలిటీలోని వివిధ విభాగాలు నిర్వహించే కార్యక్రమాలు, అధికారులు, సిబ్బంది విధులు, బాధ్యతలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ కార్పొరేటర్లు, వార్డు సభ్యులు ఎంత బాధ్యతగా ఉంటే ఆ పట్టణాలు అంతలా అభివృద్ధి చెందుతాయని అన్నారు. వివిధ విభాగాల ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ వార్డు స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలకు, సమస్యల పరిష్కారానికి ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. నిత్యం శానిటేషన్ విధానం పర్యవేక్షించాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వార్డులను శు భ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల ఎదురుగానే పరిష్కారం కావాలని ఉద్దేశంతో మున్సిపాలిటీల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, దరఖాస్తుల పరిష్కారం చురుగ్గా సాగుతోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పాలుపంచుకుంటూ అంతిమంగా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పౌరుల సేవలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అవినీతి రహిత పాలనతో ఆదర్శంగా నిలవాలని సూచించారు. మున్సిపల్ చట్టాలపై అవగాహన పెంచుకొని ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ప్రతి కార్పొరేటర్ డివిజన్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మున్సిపల్ చేపట్టే పనులను పర్యవేక్షించాలని కోరారు. వేసవి దృష్ట్యా తాగునీరు వృధా చేయకుండా అవగాహన కల్పించాలని, ఎక్కడైనా పైపు లైన్ మరమ్మతులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజా పాలన ప్రగతి ప్రాణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతి కార్పొరేటర్ డివిజన్లో పర్యటించి సమస్యలను గుర్తించాలని తెలిపారు. ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని తెలిపారు. ప్రజాపాలనలో మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు పరిష్కారం పరిష్కరించడం మంచి విషయమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన





కార్పొరేటర్లు, కౌన్సిలర్లు శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రజలకు మరింత సేవ అందించాలని తెలిపారు. డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ ఎలక్షన్ లో 66 స్థానాలకు గాను 46 మంది కొత్తగా ఎన్నికైన వారు ఉన్నారని తెలిపారు. ఇలాంటి శిక్షణ వారికి ఉపయోగకరమని అన్నారు. కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లు డివిజన్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని అన్నారు. నగరంలో మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మున్సిపల్ సమస్యలకు సంబంధించి ప్రజలు ఇచ్చిన అర్జీలు ఏ దశలో ఉన్నాయో తెలుసుకునేందుకు మున్సిపల్ డాష్ బోర్డులో సమాచారం సూచించాలని అన్నారు. దీనివల్ల జవాబుదారీతనం పెరుగుతుందని తెలిపారు. కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లకు మున్సిపల్ చట్టాలు, వ్యవస్థ, విభాగాలు వాటి పనితీరుపై అవగాహన చాలా ముఖ్యమని అన్నారు. దీనివల్ల ప్రజలకు మరింత చేరువై సేవ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన శిక్షణలో ప్రభుత్వ సేవలు, మున్సిపల్ చట్టాలు, కార్పొరేటర్ల విధులు, బాధ్యతలు గురించి స్పష్టంగా శిక్షణ ఇస్తున్నామని, నూతన కార్పొరేటర్లు కౌన్సిలర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, హుజురాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్పర్సన్ గూడూరి అంజలి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ మహమ్మద్, చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస, మున్సిపల్ కమిషనర్లు సయ్యద్ ముసాబ్ అహ్మద్, మనోహర్, మహమ్మద్ ఆయాజ్ పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు విద్యార్థులు మృతి

### మదనపల్లి పాత తండా వద్ద దుర్ఘటన

**శంషాబాద్. మార్చ్ 12. నేషనలిస్ట్ వాయిస్.**



.హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంటర్మీడియట్ విద్యార్థులు మృతి చెందారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు శంషాబాద్ లో పరీక్షలు రాయడానికి బైక్ పై బయలుదేరారు. బీహార్ రాష్ట్రానికి చెందిన బిక్కి సింగ్. ( 22). ఉత్తరప్రదేశ్ కు చెందిన సూరజ్ ( 17 ) గురువారం ఉదయం ఇంటర్మీడియట్ పరీక్షలు రాయడానికి ద్విచక్ర వాహనంపై శంషాబాద్ వైపు వస్తున్నారు. వారు శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపల్లి పాత తండా వద్దకు రాగానే వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. గుర్తు తెలియని వాహనం డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా అక్కడి నుండి పరారీ అయ్యాడు. శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గన్ పార్క్ నుంచి గాంధీ భవన్ కు భారీ ర్యాలీ

### - అమరులకు, అంబేద్కర్ కు నివాళి అర్పించిన కవ్వంపల్లి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించడానికి ముందు గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి కూడా ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి అసంఖ్యాకంగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గన్ పార్క్ నుంచి ర్యాలీగా గాంధీభవన్ చేరుకున్నారు.డప్పు చప్పుళ్ళు, బాణసంచా పేలుళ్లు,కార్యకర్తల కేరింతలు,జై జై నినాదాల మధ్య ర్యాలీ గాంధీ భవన్ వరకు 3 గంటల పాటు సాగింది.



# ఈ నెల 14వ తేదీన కరీంనగర్ లో జరిగే అనభేరి ప్రభాకర్ రావు వర్ధంతి ని జయప్రదం చేయండి

### - సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అనభేరి ప్రభాకర్ రావు 78వ వర్ధంతి సభ కార్యక్రమం ఈ నెల 14వ తేదీన కరీంనగర్ లోని కూరగాయల మార్కెట్ వద్ద గల అనభేరి విగ్రహం వద్ద నిర్వహిస్తున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన అనభేరి ప్రభాకర్ రావు భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పంతో సిపిఐ లో చేరాడని, సిపిఐ కరీంనగర్ జిల్లా మొట్టమొదటి కార్యదర్శిగా పనిచేశారని,ఆనాడు నిజాం నవాబ్ పరిపాలనకు వ్యతిరేకంగా రజాకార్ల ఆగడాలను ఎదిరించడానికి ఆంధ్రమహాసభ కమ్యూనిస్టు పార్టీల పిలుపుమేరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి దళ కమాండర్ గా పనిచేశారని,1947 మార్చి 14న మహమ్మదాపూర్ గుట్టల్లో నిజాం రజాకర్ పోలీసులు జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వీరుడు ప్రభాకర్ రావు అని అలాంటి గొప్ప నాయకుని వర్ధంతి కార్యక్రమం 77 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ జరుపుతుందని ఈ నెల 14న కూడా 78వ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు మాజీ శాసన సభాపక్ష నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరవుతున్నారని, వర్ధంతి కార్యక్రమం విజయవంతం చేయడం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభ్యుదయ వాదులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సురేందర్ రెడ్డి కోరారు.



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రుల నిలదీత

**జర్నలిస్టుల ఇండ్ల సమస్యను వెంటనే పరిష్కరించండి**

**టీయూడబ్ల్యూజే టి జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి డిమాండ్**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 12**

దశాబ్ద తరబడి అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లతో కూడిన జర్నలిస్టుల బృందం నిలదీశారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో బుధవారం జరిగిన అధికారిక కార్యక్రమంలో ముగ్గురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జె టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు జర్నలిస్టుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. దశాబ్దాలు తరబడి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, అనేక దఫాలుగా వినతిపత్రాలు విజ్ఞప్తులు, చేస్తున్న తీవ్ర కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వైఖరి సరైంది కాదని, ఇప్పటికైనా జర్నలిస్టులకు తక్షణమే ఇళ్లస్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రులు స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలపై సత్వరమే సమాలోచనచేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలు అంశంలో కూర్చొని చర్చించి సమస్యను.పరిష్కరించుకుందామని మంత్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియు డబ్ల్యూ జే టి.జె.ఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు,ఎలక్ట్రాన్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్,ఎలక్ట్రాన్ మీడియా నగర అధ్యక్షులు యలమందల



జగదీష్, సాయి , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు పానకాలరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్ రెడ్డి,వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, సుధాకర్, ఐజేయు నాయకులు గుండ్ల రాంబాబు, టీజేఎఫ్ నాయకులు మోహన్, తోట గణేష్,

# కావూరి సాంబశివరావు కి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ మంత్రి పువ్వాడ, మాజీ ఎంపి నామ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 12**

మాజీ కేంద్ర మంత్రివర్యులు కావూరి సాంబశివరావు అనారోగ్యంతో మృతి చెందారు.బంజారహిల్స్ వారి నివాసం నందు వారి పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్ ,శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ,ఎమ్మెల్సి దాసోజు శ్రవణ్ ,మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ ,వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సి కర్నె ప్రభాకర్ తదితరులు.వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.సాంబశివరావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.



# వెలుగుమట్ల బాధితులకు ఇంటి పట్టాలు

- ప్రజా పోరాటానికి న్యాయం
- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు, దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్
- 311 మందికి 75 గజాల చొప్పున పట్టాలు
- ఇళ్ల నిర్మాణ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 11 :**

ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇల్లు కూల్చివేతతో నష్టపోయిన బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలు ఆశాకిరణంగా మారాయి. ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రివర్యులు బాధితులకు 75 గజాల చొప్పున ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు, దళిత రత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. భూదాన్ భూముల్లో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు అదే స్థలంలో ఇల్లు నిర్మించాలనే డిమాండ్తో బాధితులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వివిధ పార్టీల నాయకులు కలిసి చేసిన పోరాట ఫలితంగానే ఈ నిర్ణయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 311 మంది బాధితులకు ఇంటి పట్టాలతో పాటు "ఇందిరమ్మ ఇల్లు" పథకం కింద ఇళ్ల నిర్మాణం కూడా మంజూరు చేయడం ప్రజల విజయం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేసినట్టేనని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పట్టాలు అందజేయడం పట్ల తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్డీ) రాష్ట్ర కమిటీ తరఫున కృతజ్ఞతలు, శుభాభినందనలు తెలియజేశారు. ఇంకా మిగిలిన అర్హులైన బాధితులకు కూడా త్వరగా ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబాలకు వంట సామగ్రి, బట్టలు, పిల్లల చదువుల కోసం పాఠశాల, తాగునీటి సదుపాయం, ఉచిత విద్యుత్, పార్కులు వంటి మౌలిక వసతులు కల్పించి ఆ ప్రాంతాన్ని మోడల్ కాలనీగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన సంఘాలు, నాయకులు, బాధితుల ఐక్యతే ఈ విజయానికి కారణమని డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు పట్టాలు అందించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి ధన్యవాదాలు తెలిపారు.





# విద్యార్థికి ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ లో జిల్లాస్థాయి ర్యాంకు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 12**

స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం శాఖ వారు నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో స్థానిక త్రివేణి పాఠశాలకు చెందిన సిహెచ్ సాయి దీక్షిత్ నాలుగవ ర్యాంకు సాధించడం జరిగింది. దీనికి సంబంధించి విద్యార్థికి స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన కార్యక్రమంలో మెమెంటో బహుకరించి అభినందించారు. విద్యార్థి సాధించిన ర్యాంక్ పట్ల పాఠశాల డైరెక్టర్ వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సాయి దీక్షిత్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇన్చార్జ్ చార్లెస్ , ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, పదవ తరగతి ఇంచార్జ్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు



# భువనగిరిలో సర్పంచులు, కౌన్సిలర్లకు 99 రోజుల ప్రజాపాలన శిక్షణ

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి**
**భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 12**

యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా భువనగిరి పట్టణంలో ఎ-కన్వెన్షన్, న్యూ వివేకా వద్ద నూతన సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, చైర్పర్సన్లకు గురువారం ఒకరోజు అవగాహన శిక్షణ ఏర్పాటు చేశారు, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో గ్రామీణ, పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు, ముఖ్యమాటలుప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యుడు బీర్ల ఐలయ్య సర్పంచులు, కౌన్సిలర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి జిల్లాను అభివృద్ధిలో ముందుంచాలని పిలుపునిచ్చారు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలుపై దృష్టి సారించారు. ఆలేరు నియోజకవర్గంలో చెరువులు నింపి సాగునీటి సమస్యలు పరిష్కరించామని, రాబోయే ఎండలకు ముందస్తు ప్రణాళికలు వేయాలని చెప్పారు, భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) నాలుగేళ్ల పాలనకు మంచి సహకారం అందించాలన్నారు, పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ 10 ప్రధాన అంశాలపై దృష్టి పెట్టి పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని చెప్పారు, అధికారుల సూచనలుజిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపికపై అవగాహన పొంది గ్రామాలు, పట్టణాలను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు, సెర్ప్ సి.ఈ.ఓ, పంచాయతీరాజ్ కమీషనర్ దివ్య



దేవరాజన్ 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు సద్వినియోగం చేసి అంగన్వాడీలు, పచ్చదనం, శానిటేషన్పై పనిచేయాలన్నారు, ఎస్పీ అక్షాంక్ష యాదవ్ ప్రమాద నివారణ, మాదకద్రవ్యాల నియంత్రణ, హెల్మెట్ ధరణపై అవగాహన కల్పించాలని కోరారు,జిల్లా అధికారులు 10 ప్రధాన అంశాలను పవర్పాయింట్ ప్రెజెంటేషన్లో వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కరరావు, జడ్పీ సీఈఓ శోభారాణి, మండల చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అంగన్ వాడి చిన్నారులకు చేయూతనిచ్చిన దిద్యాల నరేష్

**విద్యార్థులకు వంట సామాగ్రి అందజేసిన పంచాయతీ సభ్యుడు నరేష్**

**శంషాబాద్. మార్చ్ 12. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా గ్రామపంచాయతీ నాల్గవ వార్డు సభ్యుడు దిద్యాల నరేష్ అంగన్ వాడి విద్యార్థులకు చేయూతనిచ్చారు. చిన్నారి విద్యార్థులకు వంట ఉండడానికి వీలుగా కుక్కర్లను తన సొంత డబ్బులతో ఖరీదు చేసి అందజేశారు. చిన్నారి బాలబాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి టీచర్లకు సూచించారు. చిన్నారి బాలబాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తే శారీరకంగా మానసికంగా వారి ఎదుగుదలకు ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్నారి బాలబాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని దిద్యాల నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్. పెద్ద తూప్రా సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్. ఉప సర్పంచ్ దిద్యాల శేఖర్. పంచాయతీ సభ్యులు బుద్ధం స్రవంతి శివకుమార్. దిద్యాల రాజు. నల్లోల్ల చెన్నకేశవ. నల్లోల్ల అశోక్ . గ్రామ ప్రముఖులు అంకం కుమార్ యాదవ్ దిద్యాల గౌతం , దిద్యాల నరసింహ. దిద్యాల శశికాంత్. కేతావత్ గోపాల్, కట్కూరి సురేష్. మైల కుమార్. కేతావత్ అరవింద్. బొగ్గుల ప్రకాష్. అంకం రాఘవేంద్ర. కేతావత్ లక్ష్మణ్. దిద్యాల శేఖర్ , దిద్యల చెన్నకేశవ. కట్కూరి ప్రవీణ్. తెలుగమల్ల రాఘవేందర్. కేతావత్ శ్రీనివాస్. మోడీ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసిన దిద్యాల నరేష్

**మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆశించిన నరేష్**

**శంషాబాద్. మార్చ్ 12. నేషనలిస్ట్ వాయిస్.**



పెద్ద తూప్రా గ్రామ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గ్రామపంచాయతీ నాలుగవ వార్డు సభ్యుడు దిద్యాల నరేష్ పరీక్ష ఫ్యాడులను అందజేశారు. పెన్నులు కంపాక్స్ బాక్సులు వారికి అందజేశారు. వీటిని ఉపయోగించి విద్యార్థులు పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు . ప్రతి విద్యార్థి మంచి పేరు తెచ్చుకొని పుట్టిన గ్రామానికి కని పెంచిన తల్లిదండ్రులకు గౌరవాన్ని తీసుకురావాలని నరేష్ సూచించారు. మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్.గ్రామ సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్, ఉప సర్పంచ్ దిద్యాల శేఖర్, వార్డు సభ్యులు బొద్దం స్రవంతి శివకుమార్, దిద్యాల రాజు, నల్లోల చెన్నకేశవ్, నల్లోల అశోక్ గ్రామ పెద్దలు అంకం కుమార్ యాదవ్, దిద్యాల గౌతమ్, దిద్యాల నరసింహ, దిద్యాల శశికాంత్, కేతావత్ గోపాల్, కటుకూరి సురేష్, మైల కుమార్, కేతావత్ అరవింద్, బొగ్గుల ప్రకాష్, అంకం రాఘవేంద్ర, కేతావత్ లక్ష్మణ్, దిద్యాల శేఖర్, దిద్యాల చెన్నకేశవ్, కటుకూరి ప్రవీణ్, తెలగమల్ల రాఘవేందర్, కేతావత్ శ్రీను మోడీ కరుణాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# కేరళ వారిచే అవగాహన సదస్సు లో పాల్గొన్న టిడిపి నాయకులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 12**

గురువారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపల్ గురుదక్షిణ ఫౌండేషన్ లో చావా రఘుగారి ఆహ్వానం మేరకు అక్కడ ఔషదమొక్కలు తదితర వివధరకాలైన మొక్కల గురించి రైతులకు కేరళ వారిచే అవగాహన సదస్సు యందు పాల్గొని వాటిని పరిశీలించిన తెలుగుదేశం జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్ , నల్లమోతు సత్యనారాయణ , నామా ఉపేందర్ , కర్ణాటి అశ్వనీకుమార్ , ఎనిగళ్ల బాబురావు , మల్లెంపాటి లహరిన్ తదితరులు





# అంగన్వాడీ హెల్పర్ మీనాక్షి కీ ప్రశంసం

**దండేపల్లి మార్చ్-12(నేషనలిస్ట్ వాయిస్)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో దండేపల్లి మండలం జైతుగూడ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో హెల్పర్ గా విధులు నిర్వహిస్తున్న కుడిమేత మీనాక్షి కీ ఉత్తమ సేవా ప్రశాంస పత్రం అందించిన చైర్మన్ ధర్ని మధు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ,విధినిర్వహణలో అంకితభావం, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అంగన్వాడీ ఉద్యోగిని కీ ప్రభుత్వం "ఉత్తమ సేవా ప్రశంస" పత్రాలు, అవార్డులను అందజేస్తు ప్రోత్సహించిందాన్నారు ఈకార్యక్రమం అల్లంల అనిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# అమ్మాయి పల్లి గ్రామంలో నీళ్లు ఉన్న వాడుకోలేని పరిస్థితి

**తెల్లవారుజామున 4 గంటలకు నీళ్లు వదులుతున్న వాటర్ మెన్**

**ఈ నీళ్లు ప్రజల అవసరాల కొరక లేక నూతనంగా నిర్మిస్తున్న ఇండ్ల కొరక**

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**




చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ లో పనిచేసే వాటర్ మెన్ రాత్రి మూడు గంటలకు, మూడున్నర గంటలకు, నాలుగు గంటలకు, గేటు ఓపెన్ చేసి నీళ్లు వదలడం జరుగుతుంది. తెల్లవారుజామున అందరు నిద్రపోయే సమయంలో ఈ నీళ్లు వదలడం వల్ల ఈ నీళ్లు ఎవరికి ఉపయోగం లేకుండా వృధాగా పోవడం జరుగుతుంది. గతంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోవడం, చెప్పడం జరిగింది. అయినా గ్రామ వాటర్ మెన్ ప్రవర్తనలో మార్పు రాలేదు. ఆయనకు ఎప్పుడు ఇష్టం వస్తే అప్పుడు నీళ్లు వదలడం జరుగుతుంది. ఆ సమయంలో ఎవరు నీళ్ళు పట్టుకొని ఉపయోగించుకునే వీలు కుదరదు ఎందుకంటే ఆ సమయంలో అందరూ నిద్రపోయి ఉంటారు. గ్రామంలో ప్రజలలో చర్చ నడుస్తూ ఉన్నది ఈ సమయానికి నీళ్లు వదిలేది ఎవరి కొరకు, గ్రామ ప్రజల అవసరాల కొరక లేక కొంత మంది నూతనంగా నిర్మిస్తున్న గృహాల అవసరాల కొరక అనే చర్చ గ్రామంలో నడుస్తున్నది. మండలంలో అన్ని గ్రామాలలో ఒక సమయం ఉదయం, సాయంత్రం ఒక నిర్ణయం ప్రకారం వాటర్ మెన్ లో నీళ్లు వదలడం జరుగుతు ఉంటుంది. కానీ అందుకు విరుద్ధంగా అమ్మాయిపల్లి లో వాటర్ మెన్ కు ఇష్టం వచ్చినప్పుడు నీళ్లు వదలడం, ఇష్టం వచ్చినప్పుడు నీళ్లు బందు చేయడం, ఎవరైనా అడిగితే వాళ్ళని దూషించడం జరుగుతుంది. వాటర్ మెన్ ఇష్ట పూర్తిగా పని చేయడం జరుగుతుంది. ఈ విషయంపై మండల అధికారులు, ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలో ప్రజలకు నీళ్లు అందించే విషయము ఆ నీళ్లను ప్రజలు సద్వినియోగం చేసుకుని విధంగా నీళ్లు ప్రజలకు వీధి వీధికి వదిలే సమయం కేటాయించగలరని అలాగే ఇలాంటి విషయాలు మళ్లీ పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. గతంలో అనేకమార్లు చెప్పిన కూడా వాటర్ మెన్ పద్ధతి మార్చుకోలేదు, ఈ విషయాన్ని అనేకమార్లు మండల అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది అధికారులు కూడా ఈ విషయంపై తగు జాగ్రత్తలు తీసుకోలేదు. ఎప్పుడైనా స్పందించి నీళ్లు ప్రజలకు అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుచున్నాము.

# ఇవి ఏవీ ఆయా దేశాల సొంత సైనిక శిబిరాలు కావు

**80 దేశాల్లో 800 లకు పైగా ఉన్నవి అన్నీ విదేశీ సైనిక శిబిరాలే.అన్నీ అమెరికా సైనిక శిబిరాలు మాత్రమే.**

**నేషనలిస్ట్ వాయిస్ఉమ్మడి నల్లగొండ జిల్లా**

**మార్చి 12**

ప్రపంచంలోని మొత్తం195 దేశాల్లో 80 దేశాలు అంటే సుమారు 40 శాతం ప్రపంచం అమెరికా సైనిక శిబిరాల నిఘాలో నిత్యం భద్రత అనే ముసుగులో భయంతో బిక్కుబిక్కు మంటూ మనుగడ సాగిస్తున్నారయని అర్థం చేసుకోవాలి.ఈ 80 దేశాలు తనకు స్నేహితులని అమెరికా చెప్పుకుంటుంది.కానీ అది పాక్షిక నిజం మాత్రమే. వాటిలో కొన్ని దేశాలు మాత్రమే అమెరికా మిత్ర దేశాలు.మిగతా దేశాలకు అమెరికాతో రకరకాల అవసరాలు, వ్యాపారాలు,వాణిజ్య లావాదేవీలు సహా అనేక అవసరాలు ఉంటాయి.ఒక దేశానికి మరో దేశంలో సైనిక శిబిరం ఉండవలసిన అవసరం ఏమిటి? ఆయా దేశాల రక్షణ అవసరాల కోసం శిబిరాలను ఏర్పాటు చేశామని అమెరికా చెబుతుంది.ఎవరి రక్షణ అనేది మాత్రం ఒక పెద్ద ప్రశ్న.అవి తమ మిత్రదేశాలని,ఆ దేశాల భౌగోళిక రక్షణ కోసం తాము తమ సైనిక శిబిరాలను "స్నేహధర్మం"లో భాగంగా ఏర్పాటు చేసినట్లు అమెరికా చెబుతుంది.ఎనిమిది దశాబ్దాలుగా అమెరికా విదేశీ నీతి,రీతి అర్థం చేసుకున్న వారికి అది ఎలాంటి "నీతో, స్నేహ ధర్మమో" తేలిగ్గానే బోధపడుతుంది.తమ భౌగోళిక రక్షణను తామే చేసుకోలేని ఆయుధ సంపత్తి,సాయుధ బలగాలు లేని చిన్న,దేశాలు వాటిలో కొన్ని ఉంటాయి.వాటికి ఇరుగు పొరుగు దేశాలతో విభేదాలు,వైరాలు,శతృత్వం లాంటివి ఉండవచ్చు.అలాంటి కొన్ని దేశాలు అమెరికాను రక్షణ సాయాన్ని కోరి ఉండవచ్చు.దీంతో అమెరికా అక్కడ శిబిరం ఏర్పాటు చేసి ఉండవచ్చు. ఇలాంటి స్థితి కొన్ని దేశాలుకు మాత్రమే పరిమితం.కానీ సైనిక శిబిరాలు ఉన్న 80 దేశాల్లో ఆ స్థితే ఉంటుందా? అలాంటిది ఏమీ లేదు.అమెరికా ఆర్థిక,ఆయుధ శక్తి పట్ల ఉన్న అంతులేని భయంతో శిబిరాల ఏర్పాటును తిరస్కరించలేని ఆ దేశాల అశక్తత మాత్రమే ఇక్కడ నిజం.ఈ స్థితిని అర్థం చేసుకోగలిగితే 80 లో చాలా దేశాలు ఒక విధంగా అమెరికాకు సామంత రాజ్యాలే అని చెప్పాలి.ఒక దేశం మరో దేశంలో సైనిక శిబిరం ఏర్పాటు చేయడం అంటే ఆ దేశాన్ని శిబిరం ఏర్పాటు చేసిన దేశం ఓడించినట్లుగానే అనుకోవాలి కదా.అలా కాని పక్షంలో శిబిరం ఏర్పాటు చేసిన దేశానికి ఆ దేశం లొంగిపోయినదైనా, లేక ఇతర అవసరాలు ఏవో ఉండి ఉండాలి.80 యేళ్లక్రితం అమెరికాకు అలా లొంగి పోయిన జపాన్ సంగతిని చూద్దాం.రెండవ ప్రపంచ యుద్ధం కొనసాగుతున్న సందర్భంలో 1945 ఆగస్ట్ ఆరవ తేదీన జపాన్ లోని హీరోషిమా నగరంపై,ఎనిమిదవ తేదీన నాగసాకి నగరంపై అమెరికా అణు బాంబులను ప్రయోగించింది. అప్పటి వరకు అణు బాంబు ప్రభావం శక్తి ఏమిటో అమెరికాతో సహా ప్రపంచానికి తెలియనే తెలియదు. మానవ జాతి చరిత్రలో తొలి అణుబాంబు ప్రయోగాలవి.వాటి ప్రయోగంతో క్షణాల్లో లక్షలాది మంది మృత్యువాతన పడ్డారు,లక్షలాది మంది క్షతగాత్రు లయ్యారు. రెండు నగరాలు శవాల దిబ్బలతో మరుభూములుగా మారిపోయాయి.వంద కిలోమీటర్లకు పైగా అణుబాంబు దుష్ప్రభావం విస్తరించి పోయింది. క్షతగాత్రులై బతికున్న వారు అణు ధార్మికత ప్రభావంతో క్యాన్సర్ లాంటి అనేక ప్రాణాంతకమైన వ్యాధుల భారిన పడ్డారు.రెండు నగరాలు బూడిద కుప్పలుగా మారిపోయాయి.అప్పటి వరకు అలాంటి మానవ నిర్మిత కృత్రిమ విపత్తును ప్రపంచం చూసి ఉండలేదు.అలాంటి దుస్థితిలో అప్పటి వరకు అమెరికా శత్రు శిబిరంలో ఉన్న అణు బాంబు పీడిత, బాధిత జపాన్ దేశం అమెరికాకు పూర్తిగా లొంగిపోవలసి వచ్చింది. అలా తమ దేశంలోమూడు, నాలుగో శిబిరాల ఏర్పాటునకు జపాన్ అంగీకరించి ఉంటుంది.అలా అప్పటి నుంచి అమెరికాకు జపాన్ ఒక మిత్రదేశంగా మారిపోయిందన్నమాట. అణుబాంబు ప్రయోగంతో ప్రపంచంపై అమెరికా పెత్తనం/ఆధిపత్యం అలా మొదలైందన్నమాట.అణు బాంబు బూచి భయంతో అనేక దేశాలు రాత్రికి రాత్రే అమెరికాకు మిత్ర దేశాలుగా మారిపోయాయి.ఇప్పుడు ఇండియా అమెరికాకు అంటకాగుతూ ఉండవచ్చునేమో గాని, నాడు మాత్రం అమెరికాకు మిత్ర దేశంగా లేదు.రష్యా కూటమిలో కూడా లేదు. రష్యాతో ఒకవైపు స్నేహం చేస్తూనే,రెండు అంతర్జాతీయ ముఠాలకు ప్రత్యామ్నాయంగా అలీన దేశాల అంతర్జాతీయ కూటమిని ఒకదానిని ఏర్పాటు చేసింది ఇండియా.అమెరికా,రష్యా అనే రెండు అంతర్జాతీయ ముఠాలకు దూరంగా ఉంటూ ప్రత్యేక విదేశీ అలీన విధానాన్ని అనుసరించే వేదికను నిర్మించింది ఇండియా. ఆ వేదికలో అనేక దేశాలు భాగస్వాములయ్యాయి.కాగా రష్యా కూటమికి వ్యతిరేకంగా అమెరికా ఆధిపత్యం రోజురోజుకూ విస్తరిస్తూ 80 దేశాల్లో 800 లకు పైగా సైనిక శిబిరాలను ఏర్పాటు చేసుకోగలిగింది. 1990 లో సోవియట్ యూనియన్ కూలి పోవటంతో అమెరికా ఏకపక్ష ఆధిపత్యం పెరిగి పోయింది.ప్రపంచాన్ని వేలసార్లు సంపూర్ణంగా నాశనం చేయగల అణుబాంబులు ఇప్పటికే అమెరికా వద్ద గుట్టలు గుట్టలుగా పోగుపడి ఉన్నాయి. 1945 నాటి అణుబాంబు శక్తి, ప్రభావం చూసిన తరువాత పలు దేశాలు వాటి తయారీపై ప్రయోగాలను మొదలు పెట్టి అణుశక్తులుగా తయారయ్యాయి. చాలా దేశాలు వాటి తయారీ, ప్రయోగాల్లో నిమగ్నమై పోయాయి. ఇప్పటి వరకు తొమ్మిది దేశాల వద్ద అణుబాంబులున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అవి... అమెరికా,రష్యా, చైనా, ఫ్రాన్స్, ఇంగ్లండ్, ఇండియా, పాకిస్తాన్,ఇజ్రాయిల్, ఉత్తర కొరియా అనే తొమ్మిది దేశాలు. మొత్తం అణుబాంబుల్లో 90 శాతం రష్యా,అమెరికా అనే రెండు దేశాల వద్దనే ఉన్నాయి.చెరో ఐదు వేల చొప్పున బాంబులు ఈ రెండు దేశాలు వద్ద మాత్రమే ఉన్నాయి. తొమ్మిది దేశాల వద్ద మొత్తం12,000 లకు పైగా అణుబాంబులు ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అణుబాంబు ప్రభావం,శక్తి అర్థమైన తరువాత వాటి ప్రయోగాలు,తయారీలపై నియంత్రణ,నిఘా మొదలైంది.దీంతో అనేక దేశాలు రహస్య ప్రయోగాలను మొదలు పెట్టాయి. దీంతో అణు ప్రయోగాలపై నిషేధం విధించబడిశీది.నిషేధ అధికారం వాటికి ఎవరు ఇచ్చారో గాని నిషేధం మాత్రం అమలులోకి వచ్చింది.అమలు కూడ కఠినంగానే ఉన్నది.ఏదైనా దేశం అణు ప్రయోగాలు చేస్తున్నదనే అనుమానం కలిగితే నిషేధ అమలు సంస్థ ఆ దేశానికి వెళ్లి తనిఖీలు చేస్తుంది.అలాంటి స్థితిలో స్వీయ ఆత్మ రక్షణ కోసం అణుశక్తిని సము పార్జిశీచుకునే ప్రయోగాలు చేస్తున్న ఇరాన్ పై ఐదు రోజుల క్రితం అమెరికా, ఇజ్రాయిల్ లు సంయుక్తంగా బీకర దాడిని చేశాయి. అణు ప్రయోగాలు చేస్తున్నదనేది దాడికి చూపుతున్న ఒక సాకు మాత్రమే.అమెరికా ఇజ్రాయిల్ దాడికి ప్రతిగా ఇరాన్ పరిసరాల్లో ఉన్న పదికి పైగా దేశాల్లోని అమెరికా సైనిక శిబిరాలపై ప్రతి దాడులను మొదలు పెట్టింది.దీంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగి పోయాయి.అనేక దేశాలకు క్రూడ్ ఆయిల్ సరఫరాకు కీలక సముద్ర మార్గమైన హెర్మూజ్ జలసంధి నుంచి సరుకు రవాణా స్తంభించి పోయింది. రష్యా,చైనాలు ఇరాన్ కు మిత్ర దేశాలు అనే సంగతి ఇక్కడ చెప్పుకోవాలి.ఈ రెండు పెద్ద దేశాలు ఇరాన్ కు మద్దతుగా యుద్ధంలోకి ప్రవేశిస్తే అది మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీసే ప్రమాదం ఉంటుంది. అప్పుడు ప్రపంచ వ్యాప్తంగా పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారిపోయే పెను ప్రమాదం పొంచి ఉంటుంది.ఇంగ్లండ్,జర్మనీ,ఫ్రాన్స్ దేశాలు అమెరికాకు తోడుగా యుద్ధంలో పాల్గొంటాయని ఆ దేశాలు ప్రకటించాయి.ఈ స్థితి ఎటు వైపు మలుపు తిరుగుతుందో,ఐదు రోజులు క్రితం మొదలైన యుద్ధం ఏ స్థాయికి వెళుతుందో చెప్పలేని స్థితి ప్రపంచానికి ఆందోళన కలిగిస్తున్నది.యుద్ధం ఎంత కాలం కొనసాగుతుందో,అది ఎక్కడికి దారి తీస్తుందో ఎన్ని దేశాలను యుద్ధంలోకి లాగుతుందో అనే భయాలు ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తమౌతున్నాయి.



# నిషేధిత అలివి వలలతో మత్స్య సంపదను కొల్లగొడుతున్న దళారులు

**-చిన్నంబావి దళారుల సహాయముతో నిషేధిత అలివి వేట**

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని కృష్ణానది నది పరివాహ ప్రాంతంలో గడ్డ బస్వాపూర్, బెక్కెం, గూడెం, పెద్ద మారూర్, చిన్న మారూర్, వెల్లటూరు, అయ్యవారిపల్లి, కాలూర్, చెల్లెపాడు, ఈ గ్రామాల శివారులోని పదుల సంఖ్యలో నిషేధిత అలివివులలో వేట కొనసాగిస్తున్న ఆంధ్ర జాలర్లు. చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న దళారులు ఆంధ్రజాలర్లను తీసుకువచ్చి కమిషన్ల కొరకు నిషేధిత అలివివలలతో చాపల వేట కొనసాగిస్తున్నారు. మత్స్య సంపదను నిషేధిత అలవి వలలతో పట్టపగలే చిన్న చేపల సైతం వేటాడి వేటాడి కొల్లగొడుతున్న ఏజెంట్ స్మగ్లర్లు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడంలో భాగంగా నది పరివాహక ప్రాంతాల్లోనూ చెరువులలోనూ, కుంటలలోనూ, చేప పిల్లలను వదిలి వాటిని పెంపు చేసుకొని మత్స్యకారులను వారి జీవనోపాధిని మెరుగుపరిచే క్రమంలో మత్స్యశాఖను అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలన్న నిర్ణయంతో కోట్లలాది రూపాయలతో చేప పిల్లలను కొనుగోలు చేసి నదులలో పెంచుతుంటే మత్స్యకారుల జీవితాలను బ్రతుకు తెరువును ఆగమయ్యే విధంగా కేజీ కన్నా పెద్ద చేపలు కాకుండా చిన్న, చిన్న, గుడ్డు చేప పిల్లలను సైతం నిషేధిత అలవి వలలతో పట్టి వేస్తున్నారంటూ స్థానిక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికేతరులు కొంత మంది అధికార పార్టీ నాయకుల కను సన్నాళ్లలో స్థానిక మండల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం మరియు మత్స్య శాఖ అధికారులకు మత్స్య సంపద కొల్లబడుతున్న స్మగ్లర్లు ఇచ్చే ముడుపులకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు. అలవి వలలు నిషేధము ఉన్న స్థానిక అధికారులు పట్టపగలు అలవి వలలతో గుడ్డు చేపలను పట్టపగలే ఎండబెట్టి రాశులు పోస్తు వాహనాల ద్వారా ఇతర ప్రదేశాలకు తరలిస్తూ ఉన్న అధికారులు ఎందుకు చర్య తీసుకుంట లేరని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యశాఖ అధికారులను, రెవెన్యూ అధికారులను, పోలీసు యంత్రాంగాన్ని, స్థానికులు మత్స్యకారులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదనతో ముక్తకంఠంతో విమర్శిస్తున్నారు.



# చిన్నమారు గ్రామపంచాయతీ పరిధిలో నూతన బోరు మోటర్లు ఏర్పాటు

**-చిన్నమారూర్ గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్**

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూరు గ్రామపంచాయతీ పరిధిలో గతంలో వేసిన బోరు మోటర్లు చెడిపోవడంతో వాటి స్థానంలో నూతన బోరు మోటర్లు ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్. గ్రామ ప్రజల అవసరాల మేరకు బీసీ కాలనీలో ఉన్న దాసరి శ్రీనివాసులు కల్లం దొడ్డి దగ్గర ఉన్న బోరు గత కొన్ని రోజుల క్రితం చెడిపోవడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ దృష్టికి తీసుకురావడంతో గ్రామ సర్పంచ్ తక్షణమే స్పందించి నూతన బోరు మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజల కోరిక మేరకు నీటి వసతిని ప్రజల అవసరాల మేరకు తక్షణమే కల్పించడం జరిగింది. గ్రామ సర్పంచ్ మద్దూర్ శంకర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి వచ్చిన వెంటనే అధికారుల సమన్వయంతో గ్రామ ప్రజల సహకారంతో అందరిని కలుపుగోలు చేసుకుని సమస్య పరిష్కారం అయ్యే దిశగా ముందుకు వెళతానని సందర్భంగా అన్నారు. కాలనీ ప్రజల కోరిక మేరకు తక్షణమే స్పందించి నూతన బోరు మోటర్ ఏర్పాటు చేసి నీళ్ల వసతి ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ కు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఇస్నాపూర్ ఆటో కార్మికులకు అండగా ఉంటా బి గడీల శ్రీకాంత్ గౌడ్

## ఇస్నాపూర్ - పాశంమైలారం రూట్ లో నడుస్తున్న (షీ షటిల్) ఉచిత బస్సులను ఇస్నాపూర్ - లింగంపల్లి రూట్ లోకి మార్చాలి

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు....పాశంమైలారం పారిశ్రామిక వాడలో నూతనంగా ఏర్పాటు చేసిన (షీ షటిల్)ఉచిత బస్సు వల్ల పూర్తిగా ఉపాధి కోల్పోయిన ఇస్నాపూర్ పరిసర గ్రామాల ఆటో కార్మికులు,కొన్ని పరిశ్రమల యాజమాన్యం తమ సొంత లాభం కోసం ఉచిత సర్వీస్ బస్సును తెరకెక్కించి పన్ను ఎగవేతకు పాల్పడుతున్నారు. కార్మికుల మీద అంత చిత్తశుద్ధి ఉంటే వందల పరిశ్రమలు ఉన్న పాశంమైలారం లో సరైన ఫైర్ ఇంజన్ సర్వీస్ ఎందుకు లేదు ? మెరుగైన వైద్య సేవలు కోసం ఆసుపత్రి ఎందుకు లేవు ? సేఫ్టీ ప్రికాషన్స్ లేకపోవడం వల్లనే కదా సిగాచి లాంటి పేలుడు ఘటన జరిగినప్పుడు ఇతర ప్రాంతాల నుండి ఫైర్ ఇంజన్ లను రప్పించుకున్నారు,వేల ఎకరాల పరిశ్రమ భూములు ఉన్నప్పటికీ ఒక్క పార్కు స్థలాన్ని అయినా సరైన రీతిలో మెయింటైన్ చేసే సోయి లేదు,పరిశ్రమ రోడ్డులో వీధి దీపాలు లేవు,కనీసం త్రాగు నీరు కోసం ఉచిత వాటర్ ప్లాంటు కూడా లేదు,కామన్ టాయిలెట్స్ లేవు,ఇవన్నీ సగటు కార్మికులకు కావాల్సిన మౌలిక వసతులు కదా...వీటిని ఎందుకు పట్టించుకోరు ?ఉచిత బస్సులో ప్రయాణించే మహిళలను ఆమడ దూరంలో వదిలేస్తే కాలినడకన కిలోమీటర్ల మేర పరిశ్రమకు నడిచి వెళ్లే పరిస్థితి.నిత్యం వేలాది మంది కార్మికులతో రద్దీగా ఉండే ఇస్నాపూర్ ప్రాంతంలో కార్మికులను సకాలంలో పరిశ్రమలకు చేర్చాలంటే ఆటో కార్మికుల వల్లనే సాధ్యం అవుతుందని అన్నారు,ఇస్నాపూర్ - పాశంమైలారం రూట్ లో నడుస్తున్న (షీ షటిల్) ఉచిత బస్సులను ఇస్నాపూర్ - లింగంపల్లి రూట్ లోకి మళ్లిస్తే గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉంటున్న మహిళలకు ఉపశమనం లభిస్తుంది. వెంటనే ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ఆటో కార్మికులకు ఉపాధి కోల్పోకుండా జీవనం సాగించుకోవడానికి అవకాశం కలిపించగలరు అని స్థానిక భానుర్ పోలీస్ శాఖ వారిని,పటాన్ చెరు డీఎస్పీ గారిని,కోరిన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్.







# అంబేద్కర్ మహిళా పురస్కారం అందుకున్న - యెలుగురి కావ్యవేణు

**దండేపల్లి మార్చ్-12(నేషనలిస్ట్ వాయిస్)**

ఆల్ ఇండియా అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమం హిందూ సంస్కృతి సంప్రదాయం ప్రచారకురాలు శ్రీమతి ఎలుగూరి కావ్య కి విశిష్ట మహిళా రామబాయి అంబెద్కర్ పురస్కారం - 2026 అందజేశారు మరియు పెద్దల సమక్షంలో వారిని సత్కరించారు ఈ విశిష్టమైన పురస్కారాన్ని అందుకున్న అనంతరం కావ్య మాట్లాడుతూ ఇంతటి గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉందని ఈ అనుభూతిని పదిలంగా ఉంటుందన్నారు తెలియజేశారు.ఈ కార్యక్రమం మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం త్రిమూర్తి నాయకులు ముత్యాల శ్రీనివాస్ మరియు యెలుగురి వేణు అల్లంల అనిత అంబేద్కర్ సంఘం నాయకులు మహిళా నాయారాలులు పాల్గొన్నారు



# నిరుపేద ఆడబిడ్డ పెళ్లికానుక

**దండేపల్లి మార్చ్-12(నేషనలిస్ట్ వాయిస్)**

దండేపల్లి మండలం నర్సాపూర్ గ్రామానికిచెందిన నిరుపేద కుటుంబం మల్లేష్ మంగ గర్ల కుమార్తె వివాహం సందర్భంగా గ్రామస్తులు 24,000/రూపాయలు గురువారం అందించి పెళ్లి కూతురిని ఆశీర్వాదహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు



# జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ మెడికల్స్ హెల్త్ విభాగం చైర్మెన్ గా కాపా మురళి కృష్ణ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 12**

గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా డాక్టర్స్ మెడికల్ & హెల్త్ విభాగం జిల్లా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా డాక్టర్ కాపా మురళి కృష్ణ పదవీ స్వీకార కార్యక్రమం నిర్వహించనైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి పి సి సి కాంగ్రెస్ డాక్టర్స్ మెడికల్ & హెల్త్ విభాగం చైర్మన్ డాక్టర్ రాజీవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా టి పి సి సి డాక్టర్స్ & మెడికల్ హెల్త్ విభాగం రాష్ట్ర చైర్మన్ రాజీవ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయిలో విస్తరించే భాగంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అత్యంత శ్రద్ధతో పని చేసే వ్యక్తిని సూచించడం శుభప్రదమని, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్యులు శ్రీధర్ బాబు,దామోదర్ రాజనరసింహ లకు ధన్యవాదాలు తెలుపుతూ, వారి సలహా సూచనల మేరకు అన్ని జిల్లాలలో డాక్టర్స్ సెల్ అధ్యక్షులను నియమిస్తున్నామని మొదటగా ఖమ్మం జిల్లా కు వచ్చానని , పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే తన లక్ష్యంగా పనిచేస్తామని, ఈ జిల్లా లో కొత్తగా కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ మెడికల్ & హెల్త్ విభాగం చైర్మన్ కాపా మురళి కృష్ణ పదవికి వన్నె తెస్తారని వారికి కితాబు నిచ్చిన డాక్టర్ రాజీవ్.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ మెడికల్ హెల్త్ విభాగం చైర్మన్ పదవీ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ రాజీవ్ కు, పదవీ స్వీకరణ గావిస్తున్న డాక్టర్ కాపా మురళి కృష్ణ కి అభినందనలు తెలిపినారు, డాక్టర్ గారు ఈ పదవికి వన్నేతేవాలని, పేద ప్రజలకు వైద్యం అందించటంలో ముందుండాలని తద్వారా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, వైరా అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, దాసరి దానియేలు, రంగా జనార్ధన్,కిలారి అనిల్ కుమార్,వేల్పుల మురలి ఖమ్మం నగర ప్రముఖ వైద్యులు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితర నాయకులు పాల్గొన్నారు.







# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్మార్చి 12**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాయికల్‌లో పారిశుధ్య కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు రాయికల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందితో కలిసి పట్టణంలో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యం మరియు అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. మన ఇల్లు ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో అలాగే మన పట్టణాన్ని కూడా శుభ్రంగా ఉంచుతూ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, పారిశుధ్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

**నేషనలిస్ట్ వాయిస్రాయికల్ మార్చి 12**

రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజులకు ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ మాట్లాడుతూ పట్టణంలో జర్నలిస్ట్ సేవలు అందించుటకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం అత్యంత అవసరం ఉన్నది. ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రభుత్వానికి అధికారులకు సామాజిక సేవ సంస్థలు, విద్యార్థి, యువజన, కుల తదితర సంఘాల భావ వ్యక్తీకరణ కోసం, సమస్యల పరిష్కారానికి అందరికి అందుబాటులో పాత్రికేయుల సేవలు అత్యవసరంగా మారాయి. ఇట్టి ప్రజా సౌకర్యాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ పరిధిలో ఉన్న ఖాళీ స్థలంలో దాదాపు మూడు గుంటలకు తగ్గకుండా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు భూమి కేటాయించవలసిందిగా పురపాలక సంఘం తరుపున తీర్మానం చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపించి అట్టి భూమిని కేటాయించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య, కమీషనర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, ఉప అధ్యక్షులు యచామనేని కిరణ్ బాబు, సీనియర్ జర్నలిస్టులు ఎండి ముజఫర్, మాజీ అధ్యక్షులు వాసరి రవి, వాసం లింబద్రి గంగాధరి సురేష్, సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్, గట్టుపెల్లి నరేష్, ఎండి షాకీర్, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాదకర మలుపుల వద్ద కుంభాకార అద్దం ఏర్పాటు

## గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచిన యువకుడు

**నేషనలిస్ట్ వాయిస్రాయికల్ మార్చి12**


గ్రామాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా ఒక మంచి ఆలోచనతో ముందడుగు వేసి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు కొక్కు రంజిత్.గ్రామానికి చెందిన కొక్కు రంజిత్ ప్రమాదకరమైన మూల మలుపుల వద్ద తరచూ జరిగే ప్రమాదాలను నివారించేందుకు కుంభాకార ట్రాఫిక్ అద్దాన్ని ఏర్పాటు చేయాలని ముందుకు వచ్చారు. ఇందుకోసం ఆయన ఒక కుంభాకార అద్దాన్ని గ్రామ సర్పంచ్ కు అందజేశారు. గ్రామ ప్రజల భద్రత కోసం తీసుకున్న ఈ చొరవకు గ్రామస్థులు ఆయనను అభినందించారు. కుంభాకార ట్రాఫిక్ అద్దాలు రోడ్డు భద్రతలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పాలికార్బోనేట్ లేదా యాక్రిలిక్ వంటి మన్నికైన పదార్థాలతో తయారు చేసిన ఈ అద్దాలు బ్లైండ్ మలుపులు, రోడ్డు కూడళ్ల వద్ద ఏర్పాటు చేయబడతాయి. ఇవి సుమారు 160 డిగ్రీల వరకు వైడ్ యాంగిల్ వ్యూ అందిస్తూ డ్రైవర్లు ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు లేదా ఇతర అడ్డంకులను ముందుగానే గుర్తించేందుకు సహాయపడతాయి. దీంతో ప్రమాదకరమైన మలుపుల వద్ద ఢీకొనే ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ మంచి ఆలోచనకు గ్రామస్థులు కొక్కు రంజిత్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో రోడ్డు భద్రతను పెంపొందించడమే కాకుండా, యువతలో సామాజిక బాధ్యతను కూడా పెంచుతాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి కోసం యువత ముందుకు రావడం ఆనందకరమైన విషయం అని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెందరికో ప్రేరణగా నిలవాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మర్రిపెల్లి శ్రీనివాస్ బోగ రాజు రొట్టె శ్రీధర్ నల్లపు అంజయ్య సోమ అంజిరెడ్డి కంటే నాగభూషన్ రవి భూయయ్య తదితరులు పాల్గొన్నారు



# శ్రీనగర్ సర్పంచ్ బానోత్ రాణి ఆధ్వర్యంలో హ్యాండ్ బోర్ రిపేర్ చేయడం జరిగింది

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 12.**

లక్ష్మీదేవి పల్లి మండలం లో శ్రీనగర్ గ్రామపంచాయతీ 9వ వార్డులో ఉన్నటువంటి హ్యాండ్ బోర్ రిపేర్ చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో శ్రీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ రాణి మరియు ఈవో వంశీ బిల్ కలెక్టర్ లక్ష్మణ్ 9వ వార్డు నెంబర్ నసీన్ మరియు స్థానికులు ఎస్ కె వాహెబ్ భాస్కర్ నాయుడు బండి లక్ష్మి రాంబాబు తదితరులు పాల్గొన్నారు



## బిజెపి తెలంగాణ మీడియా ప్యానలిస్టుగా అడ్వకేట్ తులా ఆంజనేయులు నియామకం

**దండేపల్లి మార్చ్-11(నేషనలిస్ట్ వాయిస్)**



మంచిర్యాల జిల్లా వాసి అయినటువంటి తులా ఆంజనేయులుకు బిజెపి తెలంగాణ మీడియా ప్యానలిస్టుగా నియమించడం జరిగింది .తుల ఆంజనేయులు విద్యార్థి ఏబీవీపీలో ఎన్నో రకాల బాధ్యతలు నిర్వహించడం జరిగింది. 2003లో కళాశాల ప్రెసిడెంట్ గా కరీంనగర్ బీసీ ,ఒఎ ,ర్ హాస్టల్స్ ఇన్చార్జిగా ,స్టడీ సర్కిల్ ఇన్చార్జిగా అదే విధంగా మంచిర్యాల పట్టణ కార్యదర్శిగా మంచిర్యాల జిల్లా కన్వీనర్ గా బీజేవైఎం లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షునిగా ,రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ,రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నో రకాల సేవలు అందించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థి , తెలంగాణ ఉద్యమంలో ఎన్నో రకాల కార్యక్రమాల్లో మరియు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకెళ్లడం జరిగింది. ఈరోజు బిజెపి గుర్తించి తనకు బిజెపి తెలంగాణ మీడియా ప్యానలిస్టుగా నియమించడం చాలా ఆనందదాయకంగా ఉందని తెలియజేస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు గారికి ,మీాజ అంజిరెడ్డి గారు, దీజీూ అధికార ప్రతినిధి చీఎ సుభాష్ గారికి , రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ , బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్,గోమాస శ్రీనివాస్ గారికిధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను

## ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ ఈసం కళ్యాణి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 12.**

లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొన్ని ఏరియాలలో విద్యుత్ స్తంభాలు లేక చీకటిలో చాలా ఇబ్బందులు పడుతున్నాం అని ప్రజల సమస్యలు తెలుసుకొని గెలిచిన వెంటనే సర్పంచ్ ఈసం కళ్యాణి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి స్పందించాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ఏడిఈ రఘురామయ్య, ఏఈ శ్రీకాంత్, లైన్మెన్ రాధాకృష్ణ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పేద ప్రజల కష్టాలు చూసి చలించి పోయిన అధికారులు గురువారం రోజు కరెంటు పోల్స్ వేసి లైన్ లాగడం జరిగింది. సర్పంచ్ ఈసం కల్యాణ వెంటనే వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పేద ప్రజల కష్టాలు చూసి వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారుల తీరుపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కారం అయ్యేలా కృషి చేసిన ఎమ్మెల్యే కి, సాబీర్ పాషా కి, విద్యుత్ శాఖ అధికారులకు, సర్పంచ్ ఈసం కళ్యాణి మరియు బాధిత ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాకూబ్ పాషా, ప్రశాంత్ నగర్ వార్డ్ నెంబర్ బిల్లా, సిపిఐ నాయకులు ఈసం రాము, మెరుపు రమేష్,సాదిక్,నయీమ్,రేష్మ, తాహెరా,శర్మ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కోసం పుట్టిన పార్టీ

పేదల కోసం పోరాడే పార్టీ

ప్రజల గుండెల్లో నిలిచిన పార్టీ

మన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ

వైస్సార్సీపీ 16 వ ఆవిర్భావ దినోత్సవాన్ని

పురస్కరించుకొని..గౌరవ ఎమ్మెల్సీ అనంతబాబు గౌరవ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు,

ఎటపాక మండల కమిటీ ఆధ్వర్యంలో

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 12.**

ఎటపాక లోని రాజుపేట గ్రామంలోని దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద..మండల వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు శీలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నిర్వహించడం జరిగింది..మొదట గా స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గౌరవ జడ్పిటిసి ఉబ్బా సుస్మిత గౌరవ ఎంపిపి కాక కామేశ్వరి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వైస్సార్సీపీ జండాను ఆవిష్కరించినారు..అనంతరం ఎటపాక మండల కమిటీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి కేక్ కట్ చేయడం జరిగింది..కార్యక్రమం లో ఎటపాక జడ్పిటిసి ఉబ్బా సుస్మిత..ఎటపాక ఎంపీపీ కాక కామేశ్వరి..వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు..గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి.మండల ఉపాధ్యక్షులు శీలం నాగేశ్వరరావు..మండల యువజన విభాగం అధ్యక్షులు తోట శశి కుమార్..మండల కార్యదర్శి దాసరి నరేష్..మండల ప్రచార అధ్యక్షులు ముత్తి బోయిన రాము..కన్నాయిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు చల్లా మని..ఎటపాక గ్రామ కమిటీ అధ్యక్షులు ముర్రం ముత్తయ్య..కార్యదర్శి పూనెం వీరాస్వామి..విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మై సాక్షి రాకేష్..ఎటపాక వార్డు మెంబర్ మరియు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుమ్మడి నాగమణి. సీనియర్ నాయకురాలు,ఎగ్జిక్యూటివ్ మెంబర్ గజ్జల ఆదిలక్ష్మి.వైస్సార్ విగ్రహ దాత ధనపాల గోపమ్మ.సీనియర్ నాయకులు ఎటపాక కార్యదర్శి శీలం కృష్ణ..గ్రామ కమిటీ కార్యదర్శులు మాచర్ల బాబురావు.సజ్జా సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్





**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 12**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర,గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి పుణ్యక్షేత్రాన్ని గురువారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.రాష్ట్ర గవర్నర్ కు ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి గవర్నర్ కు పూల మొక్కలు బహుకరించి స్వాగతం పలికారు.తొలుత రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.వేద పండితులు,అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఆలయ కార్యనిర్వహణ అధికారి భావానీ శంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు,వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.గవర్నర్ ధ్వజ స్తంభం వద్ద మొక్కి స్వామి వారి అంతరాలయం లోఅర్చన పూజలు నిర్వహించారు.కార్య నిర్వాహణాధికా స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త స్వామి వారి ప్రసాదాన్ని గవర్నర్ కు అందచేశారు. అనంతరం అనుబంధ దేవాలయం శ్రీ పర్వత వర్ధిణి సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో స్పటిక లింగానికి అభిషేకం చేసిన గవర్నర్ దంపతులు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా నీడలోనే కడవరకు ఉందాం!!

పార్టీ లైన్ తప్పే ప్రసక్తే లేదు!!

టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయింది

బిజెపి పార్టీ పార్టీ వెంటిలేషన్ పై ఉంది!!

కాంగ్రెస్ పార్టీ వనపర్తి మండల మరియు పట్టణ కమిటీ ఏర్పాటులో సమావేశంలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ జెండా కిందనే పార్టీ లైన్లోనే కడవరకు పని పనిచేయాలని పార్టీలైన్ తప్పకూడదని పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు గురువారం పట్టణంలోని ఆర్ జి గార్డెన్స్ లో నిర్వహించిన వనపర్తి మండల మరియు పట్టణ కమిటీ ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన డిసిసి అధ్యక్షులు శివసేనరెడ్డి , ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి నుంచి మరో 15 సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని ప్రతిపక్షాలకు ఎలాంటి తావులేదు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయిపోయిందని బిజెపి పార్టీ ఆంధ్రాలోని చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ ఇచ్చిన సపోర్టుతో చివరి దశలో అధికారంలోకి వచ్చిందని నేడు బిజెపి పార్టీ వెంటిలేటర్ పై ఉందని అలాంటి పార్టీ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు ప్రతి ఒక్కరం భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ని చేసేంతవరకు శ్రమంచ కుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయాలని ఆయన సూచించారు కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణం కోసం గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టపరిచేందుకు అధిష్టానం నేడు ప్రత్యేక చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే నేడు గ్రామ కమిటీలు మండల కమిటీలు అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేస్తుందని, దీంతో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి సమచిత స్థానం లభిస్తోందని ఎమ్మెల్యే చెప్పారు మున్సిపల్ చైర్మన్లుగా , వైస్ చైర్మన్గా, కౌన్సిలర్లుగా, వార్డు సభ్యులుగా, సర్పంచులుగా, ఉపసర్పంచులుగా, ఎంపీటీసీలుగా, ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా ,జడ్పీ చైర్పర్సన్లుగా, సింగిల్ విండో అధ్యక్షులుగా మార్కెట్ యార్డ్ అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా, డైరెక్టర్లుగా , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ అనుబంధ సంఘాల అధ్యక్షులుగా ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ,వ్యవసాయ అనుబంధ సంఘాల్లో బాధ్యులుగా, కాంగ్రెస్ పార్టీ పరమైన కమిటీలలో గ్రామ అధ్యక్షులుగా, మండల అధ్యక్షులుగా, బూత్ అధ్యక్షులుగా, కమిటీలోని ఇతరత్రా బాధ్యత లాంటి అనేక విభాగాల్లో పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుందని



ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే చెప్పారు కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చాక ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల విలువలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వనపర్తి పట్టణంలో 50 కోట్ల రూపాయలతో 33 వార్డుల్లో సీసీ రహదారుల నిర్మాణం 70 కోట్ల రూపాయలతో కరెంట్ సమస్యల పరిష్కారం70 కోట్ల రూపాయలతో అమృత్ స్కీం ద్వారా తాగునీటికి సంబంధించిన ఈ విధంగా కనులను చేపట్యాం 50 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టాం 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం 250 ఒక్క రూపాయలతో 500 బెడ్ల హాస్పిటల్ నిర్మాణం 81 కోట్ల రూపాయలతో కోర్టు బిల్డింగ్ నిర్మాణం 50 కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి విద్యాభ్యాసం చేసిన పాఠశాలను అధునాతనంగా నిర్మించుకోవడం ఐటీ టవర్, బైపాస్ రోడ్డు, కేంద్రీయ విద్యాలయం, పట్టణానికి రింగ్ రోడ్డు నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణం, జిల్లా పరిషత్ రోడ్ల నిర్మాణం, చర్చిలు, ఆలయాలు లాంటి అనేక వాటి అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు మహిళల అభ్యున్నతి కోసం ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆర్టీసీ బస్సుల కొనుగోలు, వడ్డీ లేని రుణాలు, మహిళా క్యాంటీన్లు, విద్యార్థులకు బట్టల తయారీ,లిడీజిల్ బంకులు, సోలార్ ప్లాంట్ లో ఏర్పాటు రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ కేవలం వనపర్తి నియోజకవర్గంకు మాత్రమే 32వేల రేషన్ కార్డులు ఇచ్చామని ఎమ్మెల్యే తెలిపారు రైతు భరోసా, రైతు బీమా సన్న వడ్లకు బోనస్, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ లాంటి ఎన్నో పథకాలు చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే వివరించారు ఇన్ని సంక్షేమ పథకాలు చేపట్టిన సోషల్ మీడియాలో మనం తెచ్చుకోలేకపోతున్నామని ప్రతి ఒక్కరు సోషల్ మీడియాపై దృష్టి సారించి గవర్నమెంట్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుండాలని ఎమ్మెల్యే సూచించారు వీటితోపాటు వనపర్తి నియోజకవర్గానికి రెండు మార్కెట్ యార్డ్ లు, 7 సింగిల్ విండోలు మంజూరు చేయించి నట్లు ఎమ్మెల్యే తెలిపారు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపే దానికి శుద్ధి చేయాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జర్మన్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, ఓ బి సి జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతియ్య, మైనార్టీ నాయకులు రహీం, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండల అధ్యక్షులు రవి కిరణ్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, వనపర్తి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ వైభవాన్ని తిరగా రాస్తున్న 7వ వార్డు కౌన్సిలర్

దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో కౌన్సిలర్ దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి ప్రజల అభిప్రాయం మేరకు వార్డులో ఉన్న రచ్చకట్టను తన సొంత ఖర్చులతో నిర్మాణ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది. కౌన్సిలర్ దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి మాట్లాడుతూ వార్డులోని ప్రజలకు ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకువచ్చిన తక్షణమే స్పందించి వారి సమస్యను అధికారుల సమన్వయంతో ముందుకు వెళుతూ సమస్య పరిష్కారం చేసే దిశగా ముందుకు వెళతానని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. కాలనీ వాసులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రజల అభిప్రాయం మేరకు రచ్చకట్టను ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చడం ఎంతో అభినందనీయము. ప్రజల కోసం ముందుండి పనిచేస్తూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకత్వం నిజంగా ఆదర్శనియం అని ప్రజలు అభిప్రాయపడ్డారు. కౌన్సిలర్ దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి మాట్లాడుతూ 7వ వార్డు ప్రజలు కూడా తమ పన్నులు సమయానికి చెల్లిస్తూ, కలిసి మెలిసి వార్డు అభివృద్ధికి సహకరిస్తున్నారు. ఇలాంటి మంచి పనులు కొనసాగాలని, 7వ వార్డు మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా వార్డు సభ్యులకు ప్రజలకు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని సందర్భంగా అన్నారు.



# కోట్ల రూపాయల ఆదాయ బాటలో ఆర్టీసీ!!

రెండేళ్లలో వనపర్తి డిపో కి దాదాపు రూ. 10 కోట్ల పైనే ఆదాయం!!

గత టిఆర్ఎస్ హయంలో దివాలా తీసిన ఆర్టీసీ!!

నేడు లాభాల బాటలో కొనసాగుతుంది!!

నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి!!

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణలో ఆర్టీసీ పూర్తిగా దివాలా తీసి ఉండేదని... నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కోట్ల రూపాయల ఆదాయాన్ని గడిస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు గురువారం వనపర్తి డిపోకు వచ్చిన నాలుగు నూతన బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారుకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేవలం వనపర్తి డిపోకే15 పల్లె వెలుగు బస్సులు11 ఎక్స్ప్రెస్లు2 డీలక్స్ బస్సులు4 ఎలక్ట్రికల్ బస్సులు మొత్తం 32 కొత్త బస్సులు వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారుగత టిఆర్ఎస్ హయంలో వనపర్తి డిపోకు సంబంధించి రోజుకు రూ. 4లక్షలు ఉండే ఆర్టీసీ ఆదాయం నేడు 30 నుంచి 35 లక్షలకు పెరిగిందని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే కేవలం వనపర్తి డిపోకే దాదాపు 10 కోట్ల పైన ఆదాయం లభించిందని ఎమ్మెల్యే తెలిపారు వనపర్తి డిపోలో ప్రస్తుతం 118 బస్సులు ఉన్నాయని మరో 30 నుంచి 40 కొత్త బస్సులను డిపోకు తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసి వారికి నెలకు 70000 ఆదాయం వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఎమ్మెల్యే తెలిపారు నిజాం కాలంలో ఏర్పాటుచేసిన ఆర్టీసీ డిపో కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు వనపర్తి నియోజకవర్గంలోని



ప్రతి పల్లె మార్గానికి ఆర్టీసీ సర్వీసుల సేవలు అందేలా చేయడమే లక్ష్యంగా ఉన్నామని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు వెళ్లి వచ్చేలా చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, ఆర్టీసీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు


# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యులు కావాలి - కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి మార్చి 12**

ప్రభుత్వ పాలన, పథకాలు, విధులు తదితర అంశాలపై జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులకు అవగాహన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులు భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. లిప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలిలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం తంగళ్ళపల్లి మండలం జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ఐదు దశలో కార్యక్రమాలు ఉన్నాయని వెల్లడించారు ఏప్రిల్ 2వ తేదీన మొదటి దశలో భాగంగా గ్రామ సభలు నిర్వహిస్తారని, రెండో దశలో ఏప్రిల్ 16వ తేదీన మండల స్థాయిలో కార్యక్రమాలు, మూడో దశలో మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు, నాలుగు దశలో మే 22వ తేదీన జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలు, ఐదో దశలో జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారని వివరించారు.

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక**

పై సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 3వ తేదీన ప్రకటించారని, 6వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, విప్, ఎమ్మెల్యేల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఇప్పటిదాకా ఇందిరమ్మ ఇళ్లు 573 పూర్తి అయ్యాయని, మిగితా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. 3 లక్షల 91 వేల సిలిండర్లు 500 కే సరఫరా చేసామని, 46,492 మంది రైతులకు రూ.370 కోట్ల 75 లక్షల రుణ మాఫీ ప్రభుత్వం చేసిందని, లక్ష 26వేల మంది రైతులకు రైతు భరోసా అందించిందని, 22వేల 554 నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, వివిధ గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, ఇతర సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ప్రజా పాలనలో రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలు కీలకమని వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రభుత్వ పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు కావలసిన వసతులు, ఇతర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. 99 రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీలో నిత్యం పారిశుద్ధ్య పనులు, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయించాలని సూచించారు. ఇంటి పన్ను, ఇతర పన్నులు వసూలు చేయించాలని తెలిపారు. చెత్తను సేకరించి, తడి, పొడి చెత్తగా వేరు చేయాలని, సెగ్రిగేషన్ షెడ్లు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అన్ని కార్యక్రమాలపై తమ గ్రామం, మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో సమాచారం చేరవేయాలని, ఆయా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు అయి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాల భవనాల నిర్మాణాల్లో వేగం పెంచాలని, జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.తమ పరిధిలోని విద్యాలయాలు, హాస్టల్ లలో పారిశుద్ధ్య పనులు చేయించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతుందా అని పరిశీలించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని, వారికి సంక్షేమ శాఖ ద్వారా పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. రైతులు ఒకే పంటను సాగు చేయకుండా చూడాలని, ఇతర వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించాలని, పంటల వైవిధ్యాన్ని కొనసాగించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు తమ పదవి కాలంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, అర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సూచించారు.గ్రామ సభల సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో వివిధ నేరాల్లో 700 మంది మరణించారని, రోడ్డు ప్రమాదాల్లో 7వేల మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు ప్రధానంగా హెల్మెట్ లేకుండా వెళ్తుండడంతో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించాలని, వాహనం ఎక్కినప్పటి నుంచి కింద దిగే వరకూ సెల్ ఫోన్ వినియోగించవద్దని సూచించారు. ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారురోడ్డు ప్రమాద క్షతగాత్రులను మొదటి గంటలో ఆసుపత్రికి తీసుకు వెళ్లి వైద్య





సహాయం అందించే వారికి ప్రభుత్వం రహవీర్ కింద రూ. 25 వేల సహాయాన్ని అందిస్తుందని, రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రిలో రూ.1 లక్ష 50 వేల వైద్యం పొందే సదుపాయం ఉందని వెల్లడించారు.వివిధ శాఖల షెడ్యూల్, కార్యక్రమాల వివరాలను ఆయా శాఖల అధికారులు వివరించారు.పురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మార్చి 6 వ తేదీ నుండి మార్చి 15 వ తేదీ వరకు పారిశుధ్య పనులు, పెండింగ్ ఫైళ్లు పరిష్కార కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆరోగ్యంవైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 వ తేదీ నుండి ఏప్రిల్ 11 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అరైవ్ అలైవ్హోం శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 వ తేదీ నుండి ఏప్రిల్ 18 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. సంక్షేమంఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, హౌసింగ్ శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 వ తేదీ నుండి ఏప్రిల్ 26 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. శిశు భద్రత, రక్షణ "డ్రగ్స్కు నో చెప్పండి"వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 27 వ తేదీ నుండి మే 2 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. వ్యవసాయంవ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, ఇంధన శాఖల ఆధ్వర్యంలో మే 4 వ తేదీ నుండి మే 10 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. విద్యవిద్యాశాఖ ఆధ్వర్యంలో మే 11 వ తేదీ నుండి మే 16 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. యువజన, క్రీడలుయువజన వ్యవహారాలు, పర్యాటక, క్రీడా శాఖల ఆధ్వర్యంలో మే 18 వ తేదీ నుండి మే 23 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.మహిళలు మహిళా, శిశు అభివృద్ధి శాఖ, సెర్ప్ / మెప్మా ఆధ్వర్యంలో మే 25 వ తేదీ నుండి మే 30 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. పర్యావరణంఅటవీ, పర్యావరణ, విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. తమ శాఖల పరిధిలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల వివరాలు, అర్హతలు ఇతర వివరాలను వెల్లడించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా వైద్య అధికారి రజిత, మున్సిపల్ చైర్మన్లు రాజు, కళ, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి కలిసిన అభినందనలు తెలిపిన జువ్వాడి గాంధీ భవన్ లో ఘన సన్మానం

**నేషనలిస్ట్ వాయిస్:కోరుట్ల, మార్చి 12:**

మానకొండూర్ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్ గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.



## నిషాని గ్రామంలో వివాహ వేడుకలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం 12 మార్చి (నేషనలిస్ట్ వాయిస్)**

కెరమెరీ మండలం నిషాని గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ఈశ్వరిశ్రీనివాస్లను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సుగుణక్క వెంట కోవ విజయ్ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, వెంకటేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సుల్తానాబాద్ మార్చి-12 నేషనలిస్ట్ వాయిస్**

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రఘుపతి రెడ్డి సూచించారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో మూడు వందల నలభై రెండు జీవాలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ ఉపసర్పంచ్ భోగి నవీన్,వి ఎల్ వో దైవ వీణ, జె వి ఓ సాదిక్,గోపాలమిత్ర సూపర్వైజర్ సయ్యద్ జానీ , మండల పశువైద్య సిబ్బంది సత్యం,గోపాల మిత్రులు మల్లెత్తుల తిరుపతి యాదవ్, ఎం డి ఫక్రుద్దీన్, మీసాల తిరుపతి, నేరెళ్ల శ్రీకాంత్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. సర్పంచ్ రైతులకు కృతజ్ఞతలు తెలియజేశారు..



## కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వం

యువజన కాంగ్రెస్ నాయకుడు బోడేపూడి రాజా

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 12**

ఖమ్మం : గత కొన్ని రోజులుగా వెలుగుమట్ల భూదాన భూమి వివాదంలో జరుగుతున్న పోరాటంలో పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడి వారిని గెలిపించింది . కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపించింది . అర్హులైన నిరుపేదలకు కూలగొట్టిన స్థలంలోనే ఇంటి పట్టాలను మంజూరు చేస్తూ ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలతో ఇంటిని నిర్మించడం చాలా సంతోషకరంగా ఉందని మన ప్రియతమ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఖమ్మం మంత్రులు బట్టి , తుమ్మల , పొంగులేటి కార్యచరణ చేపట్టి పేదల ఇంటికాలను నెరవేర్చారని పేర్కొన్నారు . హైడ్రామాను క్రియేట్ చేసి ప్రతిపక్ష నాయకులు ఎన్ని ఆటలు ఆడిన దానిని ఛేదించుకుంటూ మన ముగ్గురు మంత్రులు పేదల పక్షాన నిలబడ్డారు . భూదాన భూమి సమస్యలను గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు . ప్రతిపక్ష రాజకీయ పార్టీలు , కుల సంఘాల నాయకులు వారి రాజకీయ పలుకుబడి కొరకు ఎన్నో ఎత్తుగడలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం చేశారు . కొంతమంది సోషల్ మీడియాను వేదికగా చేసుకుని అదే పనిగా పెట్టుకున్నారు . వారికి ఇదొక గుణపాఠం చెప్పిందన్నారు . ఈ కార్యక్రమంలో వీర , రామకృష్ణ లు పాల్గొన్నారు .



## అశ్వాపురం లో బస్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు..

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అశ్వాపురం లయన్స్ క్లబ్ సభ్యులు...

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 12, పినపాక ప్రతినిధి.**




ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్లో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ శ్రీ అంకిత్ ని లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ నంబూరు వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి అశ్వాపురం మెయిన్ సెంటర్లో ప్రజానీకం బస్సు షెల్టర్ లేక పడుతున్న ఇబ్బందులు గురించి తెలియజేసి లయన్స్ క్లబ్ అశ్వాపురం వారు బస్సు షెల్టర్ నిర్మించడానికి సిద్ధంగా ఉన్నారని అందుకుగాను మెయిన్ సెంటర్లో స్థలాన్ని ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కి పుష్ప గుచ్చాన్ని మరియు శాలువాను బహూకరించి ఘనంగా సత్కరించడం జరిగింది.



# స్పీడ్‌గా ఎన్టీఆర్ డ్రాగన్ షూటింగ్

ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఇటీవల జోర్డాన్‌లో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్, ఇప్పుడు తదుపరి యాక్షన్ వేట కోసం సిద్ధమైంది. జోర్డాన్ షెడ్యూల్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించాడు ప్రశాంత్ నీల్. ఇక ఇప్పుడు నెక్స్ట్ షెడ్యూల్‌లో కూడా భారీ యాక్షన్ ఉండబోతుందని తెలుస్తోంది. కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకోసం నగర శివార్లలోని ఒక ప్రముఖ స్టూడియోలో మూడు భారీ సెట్లను నిర్మించారట. ఇందులో విలన్ ఇంటికి సంబంధించిన సెట్ కూడా ఉందట. దాదాపు నెల రోజులకు పైగా సాగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో.. సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. ఇక ఇక్కడ షూటింగ్ పూర్తయిన వెంటనే, చిత్ర యూనిట్ తదుపరి షెడ్యూల్ కోసం శ్రీలంక వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అక్కడ కూడా యాక్షనే ఉంటుందని టాక్. మొత్తంగా చూసుకుంటే.. డ్రాగన్ యాక్షన్ షెడ్యూల్సే ఎక్కువగా ఉన్నాయి. ఈ లెక్కన ప్రశాంత్ నీల్ ఏ రేంజ్ యాక్షన్ డోస్ ఇవ్వబోతున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ మరియు మలయాళ నటుడు టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. 'కె.జి.ఎఫ్', 'సలార్' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో.. డ్రాగన్ పై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి.






# వృషకర్మ కోసం నాగచైతన్య కసరత్తులు

యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం హీరోగా తెరకెక్కుతున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం వృషకర్మపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తుండగా, టాలెంటెడ్ దర్శకుడుకార్తీక్ వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వృష కర్మ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో సాలిడ్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సినిమాలో నాగ చైతన్య పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. తాజాగా నాగ చైతన్య సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. ఆయన జిమ్‌లో తీసుకున్న ఒక ఫోటోను పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో చైతు 6 ప్యాక్ బాడీతో స్టైలిష్‌గా కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. డంబెల్స్ పట్టుకుని వర్కౌట్ చేస్తున్న ఫోటో ద్వారా ఈ సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో చూపించాడు. ఇటీవల వచ్చిన తండేల్ సినిమాలో నాగ చైతన్య డీ-గ్లామరస్ లుక్‌లో కనిపించిన సంగతి తెలిసిందే. అయితే 'వృష కర్మ' కోసం మాత్రం పూర్తిగా స్టైలిష్ మరియు ఫిట్ లుక్‌లోకి మారడం విశేషంగా మారింది. నాగ చైతన్య ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. హీరో సుశాంత్ వంటి సెలబ్రిటీలు కూడా ఈ పోస్ట్‌పై స్పందించగా, వేలాది మంది అభిమానుల్ు ÷ర్ ఎమోజీలు, లైక్స్‌తో కామెంట్స్ సెక్షన్‌ను హోరెత్తించారు. ఇదిలా ఉండగా నాగ చైతన్య సెట్స్‌కి సంబంధించిన మరికొన్ని ఫోటోలు కూడా షేర్ చేశారు. షూటింగ్ లొకేషన్స్‌లో తీసిన ఈ చిత్రాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వృష కర్మ' సినిమాపై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.

# డిఫరెంట్‌గా దీవానా మూవీ టీజర్




టాలీవుడ్ యువ నటుడు హర్షిత్ రెడ్డి హీరోగా, స్నేహ మణిమేగలై హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దీవాన'. ఈ చిత్ర టీజర్‌ను నేడు విడుదల చేశారు మేకర్స్. టీజర్ ఆరంభం నుంచి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ఒక యువకుడు ప్రేమలో పడి, ఆ ప్రేమ కోసం ఏ స్థాయికైనా వెళ్లే 'దీవాన' గా ఎలా మారాడనేది ఈ చిత్ర ప్రధానాంశం. ముఖ్యంగా ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు' మరియు 'అది నీ ప్రాణం పీక్క తినకపోతే నన్ను అడుగురా' వంటి డైలాగులు యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ అర్బన్ నేపథ్యంలో సాగే ఈ స్వచ్ఛమైన మరియు ఇంటెన్స్ లవ్ స్టోరీలో హర్షిత్ రెడ్డి తన నటనతో మరియు డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నాడు.ఈ సినిమాకు శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహించగా.. అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్స్‌లపై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 14న ఈ చిత్రం రాబోతుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ మూవీని డిస్టిబ్యూషన్ చేస్తుం

# ధురందర్-2 నుంచి ఆరి ఆరి పాట విడుదల




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధర్ కలయికలో తెరకెక్కిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రేజీ సీక్వెల్‌కు సంబంధించి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'ఆరి ఆరి' సాంగ్‌ను చిత్రబృందంగురువారం విడుదల చేసింది. 2003 నాటి పాపులర్ బాంబే రాకర్స్ ÷ుటను శాశ్వత్ సచ్‌దేవ్ ఆధునిక బీట్స్‌తో రీమిక్స్ చేయగా, రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ పాట విజువల్స్ అదరగొడుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ 310 మిలియన్లకు పైగా వ్యూస్‌తో రికార్డులు సృష్టించగా, తాజాగా విడుదలైన ఈ సాంగ్ సినిమాపై అంచనాలను మరింత రెట్టింపు చేసింది.దాదాపు రూ.400 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ జస్కిరాత్ సింగ్ రంగీ మరియు హమ్జా అనే రెండు విభిన్న పాత్రల్లో ద్విపాత్రాభినయం చేయబోతున్నాడు. అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్ మాధవన్ వంటి అగ్ర నటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం భారత గూఢచారి వ్యవస్థ చుట్టూ సాగే హై-వోల్టేజ్ డ్రామాగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ఉగాది, ఈద్ పండుగల సందర్భంగా మార్చి 19, 2026న హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇక మార్చి 18 సాయంత్రం నుంచే భారీ ఎత్తున పెయిడ్ ప్రివ్యూలు ప్రదర్శించనుండగా, అడ్వాన్స్ బుకింగ్స్‌లో ఇప్పటికే ఈ చిత్రం 'స్త్రీ 2' రికార్డులను అధిగమించి ఆల్-టైమ్ రికార్డ్ దిశగా దూసుకుపోతోంది.

# ఉస్తాద్ ప్రచారంలో బిజీగా హరీష్ శంకర్

ప్రస్తుతం హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 19న భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. దీనిప్రచారంలో భాగంగా దర్శకుడు వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమా ప్రీలుక్ పోస్టర్ విడుదలైనప్పుడు వచ్చిన రూమర్స్‌పై స్పందించారు. ప్రీలుక్ పోస్టర్‌లో హీరో వెనక నుంచి తీసిన ఫొటో ఉండటంతో అందులో ఉన్నది పవన్ కల్యాణ్ కాదు, హరీశ్ శంకరే స్వయంగా డూప్‌గా నటించారనే వార్తలు వైరల్ అయ్యాయి. టీజర్ విడుదలైన తర్వాత కూడా కొందరు ప్రేక్షకులు ఆయనే డూప్‌గా నటించారని అన్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. తాను పవన్ కల్యాణ్‌కు ఎప్పుడూ డూప్‌గా నటించలేదని స్పష్టం చేశారు. ఆ రూమర్లు చూసి తాను బాధ పడలేదని, పవన్‌తో తనను పోల్చడం, తాను ఒక స్టార్ హీరోలా కనిపిస్తున్నానని జనం అనుకోవడం తనకు సంతోషాన్నిచ్చిందని సరదాగా అన్నారు. చిత్ర పరిశ్రమలో బాడీ డూప్‌ను ఎందుకు ఉపయోగిస్తారనే విషయంపై కూడా హరీశ్ శంకర్ వివరణ ఇచ్చారు. షూటింగ్ సమయంలో హీరోలకు చిన్న గాయం తగిలినా షూటింగ్ షెడ్యూల్స్ మొత్తం అస్తవ్యస్తమవుతాయని, దీనివల్ల నిర్మాతలకు కోట్ల రూపాయల నష్టం వస్తుందని ఆయన తెలిపారు. అందుకే హీరోల భద్రతను దృష్టిలోఉంచుకుని, రిస్క్ ఎక్కువగా ఉండే సన్నివేశాల్లోనే డూప్స్‌ను వాడతారని ఆయన వివరించారు.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656